




## భూ కబ్జాదారులపై కొరడా..

**దామరచర్ల మండలంలో 23.37 ఎకరాల ప్రభుత్వ భూమిని రికవరీ చేసిన రెవిన్యూ అధికారులు**

మిర్యాలగూడ, అక్టోబర్ 22 ప్రభాతవార్త
యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ నిర్మాణంతో దామరచర్ల మండలంలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. అదే అదనుగా కొందరు అక్రమార్కులుగత ప్రభుత్వ ప్రజాప్రతినిధుల అండదండలతో చెలరేగిపోయారు.

2వ పేజీలో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 23, అక్టోబర్ 2024 16 పేజీలు

# పొల్యూషన్‌పై.. రెవెల్యూషన్

- ఇంటి గుట్టు చెప్పి శాఖకే చేటు తెచ్చారంటూ పీసీబీలో అధికారుల మధ్య రుసరుసలు
- కాలుష్య కాసారంగా మారుతున్న పల్లెలు
- ఎక్కడ చూసినా ఫార్మా వ్యర్థాలే
- గాలి కాలుష్యంతో శ్వాసకోశ సమస్యలు
- ఘాటైన వాసనలతో కళ్ల మంటలు
- పడగ విప్పుతున్న కాలుష్యం
- ప్రాణాలు కోల్పోతున్న ప్రజలు
- కాసుల కక్కుర్తిలో మునిగి తేలుతున్న పొల్యూషన్ శాఖ
- కాలుష్యం కుంపటి ఊపిరాడని దుస్థితి

**భువనగిరి, ప్రభాతవార్త :** కాలుష్యంపై చేష్టలుడిగిన నియంత్రణ మండలి వ్యవహార శైలిపై వార్త దినపత్రికలో ప్రచురితమైన వరుస కథనాలు సంచలనాలు సృష్టిస్తున్నాయి. బాధితుల గొంతుగా ప్రభాతవార్తలో ప్రచురించిన అంశాలపై అన్ని వర్గాలలో విస్తృత స్థాయిలో చర్చ జరిగింది. ఇంటి గుట్టు చెప్పి శాఖకే చేటు తెస్తారా అంటూ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో అధికారులు, సిబ్బంది నియంత్రణ కోల్పోయి పరస్పరం రుసరుసలాడుతున్నట్లు సమచారం. ప్రజల నుంచి తిరుగుబాటు ఎదుర్కొనకముందే దిద్దుబాటు చర్యలు తీసుకునేందుకు పీసీబీ అధికారులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. ఇటీవల పొల్యూషన్ శాఖలో చోటు చేసుకుంటున్న అవినీతి అక్రమాలపై కూకటి వేళ్ళతో లోతైన పరిశోధనాత్మకమైన ప్రత్యేక కథనాలతో ఉతికి ఆరేస్తుంది.

ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాలకు సమాచారం చెప్పుకోలేక ఒకవైపు, ఇప్పటి వరకు నిబంధనలకు తూట్లు పొడుస్తూ బరి తెగిస్తున్న ఫార్మా కంపెనీల నిర్వహకులతో దొడ్డిదారిన చేతులు కలిపి ముడుపులు దండుకున్న బాగోతాలు వెలుగులోకి వస్తుండడంతో పొల్యూషన్ శాఖలో పనిచేసే కొంతమంది అదికారుల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్నచందంగా తయారైంది. కెమికల్ భూతం యాదాద్రి జిల్లా పరిధిలోని పోచంపల్లి మండలంలో దోతిగూడెం, అంతమ్మగూడెం గ్రామాలతో పాటు చౌటుప్పల్, బీ.బీ.నగర్, బొమ్మలరామారం మండలాల పరిధిలో కొనసాగుతున్న

2 లో..

**వార్త వరుస కథనాలపై ప్రజల్లో చర్చ**






# లక్ష్యం పూర్తికి.. తప్పని ఒత్తిడి

- రెండు సీజన్లో వెనుకబడ్డ సూర్యాపేట జిల్లా
- ముందుకు సాగని మిల్లుల తనిఖీలు
- గడువు సమీపిస్తుండడంతో మిల్లర్లలో ఆందోళన
- ఈ వానాకాలం డిఫాల్ట్ మిల్లులకు తప్పని తిప్పలు

### సీఎంఆర్ సేకరణకు అధికారుల చర్యలు

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఎన్నిసార్లు గడువు ఇచ్చినప్పటికీ మిల్లర్లు మాత్రం సీఎంఆర్‌ను ప్రభుత్వానికి చెల్లించటంలో జాప్యం చేస్తున్నారు. జిల్లా స్థాయిలో అధికారులు మిల్లర్లపై ప్రతిసారి గడువులోపు సీఎంఆర్ చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారు. నోటీసులు మిల్లర్లకు జారీ చేశారు. కేసులు కూడా పెట్టారు. కొందరు మిల్లర్లు తిరిగి కోర్టును ఆశ్రయించి బెయిల్‌పై వచ్చారు. ప్రభుత్వము గత కొంతకాలంగా గడువును పొడిగిస్తూ సీఎంఆర్ బకాయిలు చెల్లించాలని మిల్లర్లను కోరుతున్నారు. అయినప్పటికి ప్రయోజనం లేకుండా పోతుంది. 2023-24 వానాకాలం సీజన్, యాసంగి సీజన్లో ధాన్యాన్ని ప్రభుత్వము ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రైస్ మిల్లర్లకు కేటాయించారు.

2 లో..



# విద్యార్థి దశ చాలా కీలకమైనది

**- ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి సారించాలి**

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెండగే**

రాజాపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త :



2వ పేజీలో...

విద్యార్థి దశ కీలకమైందని, ప్రతి ఒక్కరూ విద్యపై దృష్టిసారించాలని అందుకు ప్రతి ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెండాగే అన్నారు. మంగళవారం రాజాపేట మండలం పాముకుంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాషాగూడెంలోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలను సందర్శించి పరిసరాలను పరి శీలించారు. పాఠశాలలోని మౌళిక వసతుల ఏర్పాట్ల గురించి ఉపాధ్యాయులను

# లక్ష్యం పూర్తికి తప్పని ఒత్తిడి

(మొదటి పేజీ తరువాయి..)

ఎఫ్‌సిఐ ధాన్యాన్ని బిల్డింగ్ చేసి బియ్యం ఇచ్చేందుకు ఈ నెలాఖరు వరకు గడువు విధించింది. కానీ మిల్లర్లు మాత్రం బియ్యం ఇచ్చేందుకు వెనకడుగు వేస్తున్నారు. బకాయిలు ఉండిపోయాయి. దీంతో జిల్లా స్థాయిలో అధికారులు మిల్లర్లపై మరోసారి ఒత్తిడి తెస్తున్నారు. అక్టోబర్ నెలాఖరులోపు సీఎంఆర్ చెల్లించాల్సి ఉండగా బకాయిలు కనిపిస్తుండడంతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో అధికారులు మిల్లర్లపై ఒత్తిడి పెంచుతున్నారు. సీఎంఆర్‌ను అప్పగించడంలో సూర్యాపేట జిల్లా వెనుకబడింది. 2023-24 వానాకాలం సీజన్లో సూర్యాపేట జిల్లాలో 61% బియ్యాన్ని మాత్రమే తిరిగి ఇచ్చారు. నల్లగొండ జిల్లాలో 96%, యాదాద్రి భువనగిరి జిల్లాలో 90% బియ్యాన్ని తిరిగి ఇవ్వగా సూర్యాపేట జిల్లాలో అతి తక్కువగా ఇచ్చి వెనుకబడిపోయారు. ఇక మాత్రం గడువు పొడిగించకుండా మిల్లర్లపై ఒత్తిడి చేసి సీఎంఆర్ అప్పగించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ వానాకాలం మాత్రం ధాన్యాన్ని నేరుగా గోదాములకు తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో గోదాములను సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. మిల్లర్లకు ధాన్యాన్ని అప్పజెప్పి సీఎంఆర్ కోసం నెలల తరబడి ఎదురుచూసే దానికంటే ధాన్యాన్ని గోదాములకు తరలించటమే శ్రేయస్కరమని భావించి ప్రభుత్వము నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే బకాయి పడ్డ సీఎంఆర్ వసూలు చేసే పనిలో అధికారులు ఉన్నారు. మిల్లర్లపై ఒత్తిడి తెస్తున్నారు. 2023-24 యాసంగి సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ విషయంలో మూడు జిల్లాలు వెనుకబడి ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 27%, నల్లగొండ జిల్లాలో 67%, యాదాద్రి భువనగిరిజిల్లాలో 40% సీఎంఆర్ మాత్రమే ప్రభుత్వానికి ఇచ్చారు. రెండు సీజన్లలో సూర్యాపేట జిల్లా వెనుకబడడంతో అధికారులు గట్టిగా ఒత్తిడి చేయక తప్పదం లేదు. 2023-24 వానాకాలం సీజన్లో సూర్యాపేట జిల్లాలో 2,08,114 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లర్లకు ఇచ్చారు. ఇప్పటివరకు 85,108 మెట్రిక్‌టన్నుల ధాన్యం మాత్రమే ఇచ్చారు. 55,046 మెట్రిక్ టన్నులు బకాయి ఉంది. నల్లగొండ జిల్లాలో 3,22,754 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లర్లకు ఇచ్చారు. 2,08,442 మెట్రిక్ టన్నులు మాత్రమే మిల్లర్లు తిరిగి ఇవ్వడం జరిగింది. 9,134 మెట్రిక్ టన్నులు బకాయి ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,65,197 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లర్లకు ఇచ్చారు. తిరిగి మిల్లర్లు 1,58,493 మెట్రిక్ టన్నులు మాత్రమే ఇవ్వడం జరిగింది. 20,394 మెట్రిక్ టన్నులు బకాయి పండింది. ఇది ఇలా ఉండగా 2023-24 యాసంగి సీజన్లో సూర్యాపేట జిల్లాలో 1,19,253 మెట్రిక్ టన్నుల ధాన్యం బకాయి పడింది. నల్గొండ జిల్లాలో 72,282 మెట్రిక్ టన్నులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,10,667 మెట్రిక్ టన్నుల ధాన్యం సిఎంఆర్ రూపంలో ప్రభుత్వానికి బకాయి ఉంది. రెండు సీజనల్లో పరిస్థితి అనుకూలంగా లేకపోవడంతో మిల్లర్లపై మరోసారి అధికారులు చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. పెద్దమొత్తంలో బకాయిలు ఉండడంతో అధికారులు ఈనెల మొదటి వారంలో మిల్లులను తనిఖీ చేశారు. ఎఫ్‌సిఐ అధికారులు ఒకటి రెండు రోజులు తనిఖీలు చేసి ఉన్నత అధికారుల నుండి రెండు రోజులు తనిఖీలు చేసి ఉన్నత అధికారుల నుండి ఆదేశాలు రావడంతో వెంటనే తనిఖీలు నిలిపివేశారు. అసలు మిల్లులలో ధాన్యం ఉందా లేదా అనే విషయమై చేసిన తనిఖీలు ఒకటి రెండు రోజులకు మాత్రమే పరిమితమైంది. ఈ నేపథ్యంలో డిఫాల్ట్ మిల్లులను గుర్తించిన అధికారులు ఈ వానాకాలం సీజన్‌కు సంబంధించి ధాన్యాన్ని తరలించేందుకు 11 గోదాములను సిద్ధం చేశారు. అధికారులు తనిఖీలు కూడా నిర్వహించారు. 11 గోదాములలో 1,83,836 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఉంచవచ్చని అధికారులు అంచనా వేశారు. ఖాళీ స్థలాలను కూడా ఏర్పాటు చేశారు. ఈ వానాకాలం ఎంత ధాన్యం దిగుబడి వస్తుందో ముందుగానే అంచనా వేసి అందుకు అనుగుణంగా సన్న రకం దొడ్డు రకం ధాన్యాన్ని గోదాములకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నారు. దీంతో డిఫాల్ట్ మిల్లర్లలో ఆందోళన ప్రారంభమైంది. ఈ సారి సీఎంఆర్ విషయంలో ప్రభుత్వము మిల్లర్ల పట్ల కఠినంగానే వివరించేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే వానాకాలం ధాన్యాన్ని గోదాములకు తరలించేందుకు చర్యలు తీసుకుంటుంది.

# పొల్యూషన్‌పై రెవెల్యూషన్

(మొదటి పేజీ తరువాయి..)



కొన్ని ఫార్మా కంపెనీలను నిబంధనలను గాలికి వదిలేస్తూ ప్రాణంతకమైన రసాయన వ్యర్ధ పదార్ధాలను ఎక్కడ పడితే అక్కడ వదిలేస్తుండడంతో అంతుచిక్కని ఆరోగ్య సమస్యలతో సమతమత మవుతున్నారు. దోతిగూడెం, అంతమ్మగూడెం గ్రామాల్లో ఎక్కడ చూసినా ఫార్మా కంపెనీలు వదిలేసిన వ్యర్ధ పదార్ధాలే దర్శనమిస్తున్నాయి. ఈ గ్రామాలపై ఫార్మా కంపెనీల నుంచి వెలువడే కాలుష్యం వడగ విప్పుతుండడంతో ప్రాణాంతకమైన అంటువ్యాధులు సంబవించే ప్రమాదాలు లేకపోలేదు. కాలుష్య కాసారంగా ఈ గ్రామాలు మారుతుండడంతో నిత్యం నిద్ర లేచిన దగ్గర నుంచి మొదలుకుని రాత్రి పడుకునే వరకు వాతావరణ కాలుష్యంతో తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. కాలుష్య కోరల్లో కంపెనీలకు సమీప గ్రామాల ప్రజలు విలవిలలాడుతున్న వాటిని నిరోధించాల్సిన కాలుష్య నియంత్రణ మండలి కాసుల కక్కుర్తికి మరుగుతుంది తప్ప క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమార్కులపై చర్యలు తీసుకున్న పాపాన పోవడం లేదని స్థానిక ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. పచ్చని పంట పొలాలపై కెమికల్ కంపెనీల నుంచి వెలువడే వ్యర్ధ పదార్ధాలు పంజా విసురుతుండడంతో పంటలు ఎదుగుదల నిలిచిపోయి నేడు వ్యవసాయం చేయలేక, పట్టణాలకు వలస పోయి జీవన పోరాటం సాగించాల్సిన దుస్థితి నెలకొంది. చౌటుప్పల్, పోచంపల్లి మండలాల పరిధిలో కెమికల్ కంపెనీలు కొనసాగుతున్న గ్రామాల నుంచి ఆడపిల్లలను పెండ్లిళ్లు చేసుకోవడానికి ముందుకు రావడం లేదు. మగ పిల్లలకు ఇతర గ్రామాల నుంచి పిల్లను ఇవ్వాలంటే అంతమ్మగూడెం, దొతిగూడెం గ్రామాల పొలిమేరలు దాటి జీవనం గడిపితేనే పిల్లను ఇస్తామంటూ తేల్చి చెప్పుతుండడంతో అనేక మంది యువకులు రాజధానికి మకాం మార్చిన సంఘటనలు సైతం లేకపోలేదు. నిత్యం కాలుష్యం కోరల్లో చిక్కుకుని బతుకు పోరాటాన్ని దినం ప్రాణగండం నడుమ బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీస్తున్న ప్రజలకు అండగా నిలవాల్సిన కాలుష్య నియంత్రణ మండలి కాసుల కక్కుర్తికి మరిగిన కొంతమంది అధికారులు పొల్యూషన్ బోర్డు ఉన్నతాధికారులకు తప్పుడు గణాంకాలు చేరవేస్తున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. స్థానిక ప్రజాప్రతినిదులు, జిల్లా కలెక్టర్ కెమికల్ ఫ్యాక్టరీల నుంచి ప్రాణాంతకమైన రసాయనాలను వెదజల్లుతున్నారని స్పష్టంగా గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ ఆదేశాలు జారీ చేసినా పీసీబీ అధికారులు మాత్రం మామూళ్ళ మత్తులో నుంచి బయట పడకపోవడమే కాకుండా ఇతర శాఖలపై నేపం నెట్టివేస్తూ కాలం వెళ్ళదీయడానికి పూనుకుంటున్నారు. ఇటీవల అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాల ప్రజలను పట్టి పీడిస్తున్న కాలుష్య భూతాన్ని నివారించాలంటూ స్థానిక ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఇటీవల జరిగిన లోక్‌సభ సమావేశాల్లో గొంతెత్తి ప్రశ్నించిన స్థానిక పీసీబీ అధికారుల్లో మాత్రం ఎటువంటి చలనం కలుగకపోవడం గమనార్హం. యేండ్ల తరబడి నుంచి ఒకే చోట తిష్టవేసి కెమికల్ కంపెనీ అక్రమార్కులతో అంటకాగుతూ కోట్లకు పడగలెత్తుతున్నందునే ఇక్కడి స్థానిక ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న పొల్యూషన్ భూతంపై కొరడా ఝలపడం లేదన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

**-పొల్యూషన్ బోర్డు కాదు... అది కంపెనీల డెవలప్‌మెంట్ బోర్డు**

**-రావుల లింగస్వామి .. సామాజిక కార్యకర్త**



ప్రజల ఆరోగ్యాన్ని పీల్చిపిప్పి చేస్తున్న కంపెనీ నిర్వ హకు లపై కొరడా ఝలిపిం చాల్సిన పొ ల్యూషన్ బోర్డు అది కంపెనీల డె వలప్ మెంట్ బో ర్డుగా మారిందని అంతమ్మ గూడెం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త రావుల లింగస్వామి ఆరోపించారు. నిత్యం శ్వాస కోశ వ్యాధులతో బాధపడుతున్నారని పీసీబీ అధికారులకు ఫిర్యాదులు చేస్తే కనికరం చూపే నాధుడే కరువయ్యాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**-గ్రామాల్లో ఉండలేని పరిస్థితి**

**-ముద్ద సత్యం**



కెమికల్ కంపెనీల నుంచి వెదజల్లే రసాయన వ్యర్ధ పదార్ధాల దుర్వాసన వల్ల గ్రామాల్లో ఉండలేని దుస్థితి నెలకొందని దోతిగూడెం గ్రామ వాసి, సామాజిక కార్య కర్త ముద్దసత్యం ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం గ్రామాల్లో ఇక్కడ మంచినీరు తాగలేకపోతు న్నామని, పొల్యూషన్ కారణంగా అంతుచిక్కని ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్న తమ గోస తీర్చే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

# విద్యార్థి దశ చాలా కీలకమైనది

(మొదటి పేజీ తరువాయి..)

అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పాఠశాల పరిధిలో నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతను ఏర్పాటు చేయాలన్నారు. పరిసర ప్రాంతాలలో ఉన్న పిచ్చి మొక్కలను తీసివేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో 6వ,4వ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. హిందీ పాఠ్యపుస్తకంలోని పేరాని పిల్లలతో చదివించారు. పాఠశాలలో చదువుకునే పిల్లలందరికీ స్కూల్ యూనిఫాం అందించారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మోనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం అందించాలన్నారు. మధ్యాహ్నం భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరుశాతం పెంచాలన్నారు. మండలంలోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల సంఖ్య వివరాలను ఎంఈఓ చందా రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్వహణ పట్ల, ఎంఈఓ రమేష్ పర్యవేక్షణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కాపాగూడెంలోని అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించి పిల్లల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి బియ్యం, పాల పాకెట్స్, కోడి గుడ్ల నిల్వలను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రానికి పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా అంగన్‌వాడీ టీచర్ చూడాలన్నారు. పూర్వ ప్రాథమిక విద్య వర్క్ బుక్‌ను పరిశీలించి, చిన్నారులతో ముచ్చటించారు. బాల్యదశలోనే చిన్నారులకు సులభతరంగా అర్థమయ్యే విధంగా విద్యను అందించాలన్నారు. పౌష్టికాహార లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు ఆట, పాటలు నేర్పించాలన్నారు. మంచి విద్యాబుద్ధులు నేర్పించాలని అంగన్‌వాడీ టీచర్‌కు సూచనలు చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలోని బాలింతలకు, గర్భిణీలకు పౌష్టిక ఆహారం అందిస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దామోదర్, మండల అభివృద్ధి అధికారిణి నాగవేణి, మండల విద్యాధికారి చందా రమేష్, అంగన్‌వాడీ టీచర్ కృష్ణవేణి, సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

# భూ కబ్జాదారులపై కొరడా..

(మొదటి పేజీ తరువాయి..)

దొడ్డదారిన ధరణిలో పేర్లు నమోదు చేసుకొని నిబంధనలకు విరుద్ధంగాప్రభుత్వ భూముల్లో పాగా వేసి పట్టాలు కూడా పొందారు. ప్రభుత్వ పాలనమారడంతో బాధితుల ఫిర్యాదు మేరకు తాజాగా 8 కోట్ల రూపాయలవిలువ చేసే 23.37 ఎకరాల మేర సీలింగ్ భూముల అక్రమణ వెలుగులోకి వచ్చింది. విచారణ చేసిన రెవిన్యూ అధికారులు అక్రమార్కులపట్టాలు రద్దు చేసి ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. వివరాలు పరిశీలిస్తే.. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం యాదాద్రి పవర్‌ప్లాంట్ సమీపంలోని తాళ్లవీరప్పగూడెం గ్రామంలోని సర్వే నెంబర్లు 66, 67లో ఉన్న భూమి ప్లాంట్‌కు సమీపంలో ఉంది. 1997లో సీలింగ్ యాక్ట్ ప్రకారం జాబిశెట్టి శేషమ్మ పేరు మీద ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. పవర్‌ప్లాంట్ నిర్మాణంతో భూములకు ధరలు ఒక్కసారి పెరగ్గా రాజకీయ పలుకుబడి కలిగిన ఓ వ్యక్తి అ ప్రభుత్వ భూమిపై కన్నేసాడు. అప్పటి రెవిన్యూ అధికారులను మచ్చిక చేసుకొనిధరణిలో తమ బంధువులు అనుచరుల పేర్ల నమోదు చేసుకొని ఏకంగా పట్టాలు కూడా పొందారు. ఈ విషయమై ఫిర్యాదులు అందడంతో విచారణ చేసిన అధికారులు సర్వే నెంబర్ 67లో 8.29 ఎకరాలు సర్వే నెంబర్ 66లో 12.39 ఎకరాలలో అక్రమంగా పట్టాలు పొందినట్లుగుర్తించారు. ఈ భూములు అంబటి రామాంజనేయులు పేరు మీద 6 ఎకరాలు, విజం ముసలయ్య పేరున 5.29 ఎకరాలు, సాధినేని శ్రీనివాస్‌రావుపేరున 2.25 ఎకరాలు, రాయికింది దివ్య పేరున 3 ఎకరాలు, నాలావత్ కమిలిపై 3 ఎకరాలు ఇండియా సిమెంట్స్ 1 ఎకరం పట్టా పొందినట్లుగా గుర్తించిన అధికారులు వాటిని రద్దు చేసి స్వాధీనం చేసుకున్నారు. ఈ భూములను గత ప్రభుత్వ పెద్దలు బినామి పేర్లతో అక్రమించినట్లు అరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా వివిధ సర్వే నెంబర్లలో ఉన్న 120 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూముల్లో ఇంకా పలువురు అక్రమంగా పట్టాలు పొందినట్లు ఆరోపణలు ఉన్న నేపథ్యంలో అధికారులు సమగ్రంగా విచారణ జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. సీలింగ్ ల్యాండ్‌లో అక్రమ పట్టాలపై అందిన ఫిర్యాదుల నేపధ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టాల రద్దుకు చేసినట్లు దామరచర్ల మండల తహశీల్దార్ జవహర్‌లాల్ తెలిపారు. సమగ్ర విచారణ జరపాలని సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు: దామరచర్ల మండలాల పరిధిలో ఉన్నటువంటి గత బిఆర్‌ఎస్ నాయకుల హయంలో ప్రభుత్వ భూములను కలుపుకొని వెంచర్లను వేశారని.. ఈ సీలింగ్ భూమిలో పట్టాల వ్యవహారం, ప్రభుత్వ భూముల్లో వెంచర్లపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బెజ్జం సాయి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణఅమిత్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

# ఐదుగురు దొంగల అరెస్టు రిమాండ్ తరలింపు



**మునగాల ప్రభాతవార్త:**

ట్రాన్స్ ఫార్మర్‌లలో కాపర్ వైర్ దొంగిలించి అమ్ముకునే 5గురు దొంగలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కోదాడ డిఎస్‌పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మండల పరిధిలోని మొద్దుల చెరువు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం ముప్పారం గ్రామానికి చెందిన కొంచెం కోటేష్, రూపాని గోపి, రూపాని నాగయ్య, వరికుప్పల శ్రీను, కొంచెం విజయ్ అనే గురు వ్యక్తులు 2 ద్విచక్ర వాహనాలపై కలిసి వస్తుండగా వారిని ఆపి విచారించగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో వారిని స్టేషన్ తీసుకొచ్చి ఎంక్వయిరీ చేయగా కొంతకాలంగా నడిగూడెం, మునగాల, పెన్ పహాడ్ మండలాల పరిధిలోని లిఫ్ట్ కెనాల్‌పై ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌లను పగలగొట్టి అందులో కాపర్ వైర్ దొంగతనం చేస్తున్నామని ఒప్పుకున్నట్లు తెలిపారు. అనంతరం స్వగ్రామం వెళ్లి ఇంటి వద్ద పరిశీలించగా రూ.3,60,000 విలువ గల 2 క్వింటాళ్ళ, 20 కేజీల కాపర్ ఫైర్ పట్టుబడినట్లు తెలిపారు. వీరు గత కొంతకాలగా దొంగతనాలకు పాల్పడుతున్నారని వీరిపై పలు స్టేషనల్లో కేసులు కూడా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు. ఆయన వెంట సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

## ఘనంగా పింగల్‌అన్న జన్మదినోత్సవ వేడుకలు

**బీబీనగర్, అక్టోబర్ 22 పభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి జన్మదిన వేడుకల సదంర్భంగా పింగల్ అన్న సేవాదళ్ ఆద్వర్యంలో బీబీనగర్‌లోని ఎయిమ్స్ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. జన మ్మదిన కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పింగల్ అన్న సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్‌గౌడ్, అధ్యక్షులు ఎండి.మోయిన్, ఉపాధ్యక్షులు తుమ్మల నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎలుగల నరేందర్, తంగళ్లపల్లి రవి, కాసుల అజయ్‌కుమార్, శివ, నరేష్, నాని, యశ్వంత్ తదితరులున్నారు.

## శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయం చుట్టూ సిసి రోడ్డు

**చౌటుప్పల్, అక్టోబర్ 22 పభాతవార్త**



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయం చుట్టూ సిసి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఆలయాల పవిత్రతను కాపాడుకోవాలన్నారు. గౌడ సంఘం ప్రతినిధులు, కంఠ మహేశ్వర స్వామి ఆలయ ప్రతినిధులు అడిన వెంటనే స్పందించి సిసి రోడ్డును వేయించిన మున్సిపల్ ఛైర్మన్ రాజును అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు సందగళ్ల విజయ సతీష్, ఎండి.బాబా షరీఫ్, కొయ్యడ సైదులుగౌడ్, గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్య, అధ్యక్షులు చింతకింది అంజయ్యగౌడ్, చెవ్వగోని వెంకటేశంగౌడ్, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ఉప్కాగుల రమేష్‌గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణగౌడ్, ఊడుగు మల్లేశం, పాలకుర్ల స్వామి, ఊడుగు ఇస్తారి, వర్కాల రవి, బొంగు రమేష్, బాబు, శ్రీశైలం, సైదులు, కాసుల వెంకటేశం, రాజపేట అశక్, ఉషా, నాగరాజు, పాండు తదితరులున్నారు.

## గుజ్జకు ఆర్టీసి బస్సును పునరుద్దరించాలి

**సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 22 పభాతవార్త**

సంస్థాన్‌నారాయణపురం మండలం గుజ్జ గ్రామానికి గత కొంత కాలంగా ఆర్టీసి బస్సు సర్వీసు రద్దు అయి య్యందని, దీంతో ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఏర్పుల సుదర్శన్ ఆరోపించు. ఎలాంటి ప్రైవేటు వాహనాల సౌకర్యం లేని గుజ్జ గ్రామానికి ప్రజలు రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులకు గురౌతున్నారని, ఈ విషయంపై ఆర్టీసి అధికారులు స్పందించి రద్దు చేసిన ఆర్టీసి సర్వీసును పునరుద్దరించాలని కోరారు.

## సీజనల్ వ్యాధులను అరికట్టాలి

**సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 22 పభాతవార్త**

సీజనరల్ వ్యాధులను అరికట్టేందుకు ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని పలువురు కాంగ్రెస్ నాయకులు కోరారు. మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఆరోగ్య కేంద్రాని న్ సందర్శించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలను తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల అరికట్టడం కోసం, పాము, కుక్క కాటుకు సంబందించిన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ఏమైన ఇబ్బందికరమైన విషయాలు ఉన్నా తమకు తెలిపితే స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందుల బాలక్రిష్ణ, ఏపూరి సతీష్, కొన్‌రెడ్డి నర్సింహా, గుణగంటి రాజు, పూలమోని భిక్షపతి, బద్దం గిరి, ఎడ్ల సీతయ్య తదితరులున్నారు.

## హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహణ కలిగి ఉండాలి

**సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 22 పభాతవార్త**



హెచ్ఐవి, ఎయిడ్స్, సుఖ వ్యాధులపై సంపూర్ణ అవగాహనతో ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మాతేశ్వరి అన్నారు. జాతీయ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నారాయణపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్, టిబి, సుఖ వ్యాధులపై అవగాహన కల్పించారు. లింక్ వర్కర్ భాగ్యలక్ష్మి హెచ్ఐవి వా వ్యాప్తి చెందే మార్గలు, నియంత్రదణ పద్దతులు, చికిత్స విధానం గురించి వివరించారు. సుఖ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు మంగ్యా నాయక్, ఎన్ఎస్ఎస్ అదికారులు, వాలంటీర్లు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### హత్య కేసులో జీవిత ఖైదు, జరిమాన

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 22:**

భూమి పంచాయతీ విషయం మనస్సులో పెట్టుకొని ఒకరిని హత్య చేసిన కేసులో నిందితునిపై నేరం రుజువు కావడంతో అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన అలుగుల చినజంగారెడ్డికి జీవిత ఖైదు, 5వేల రూపాయల జరిమానను విదిస్తూ మిర్యాలగూడ 5వ అదనపు జిల్లా సేషన్స్ న్యాయమూర్తి వేణు మంగళవారం తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే 2018 జూన్ 12న అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బాధితుని భార్య అలుగుల కనకదుర్గ తన భర్త అలుగుల పెద్దవెంకట్‌రెడ్డి తమ పొలంలో చనిపోయి ఉన్నాడని తెలిసి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్.ఐ. సతీస్ కేసు నమోదు చేయగా, కె.ధనుంజయ్ సీఐ కేసు దర్యాప్తు చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. నిందితుడు హత్య చేసినట్లు నేరం రుజువు కావడంతో పైశిక్షను విదిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

## రాంమూర్తియాదవ్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 22:**



త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామంలో ఈనెల 26న చలకుర్తి మాజీ శాసన సభ్యులు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయన కుమారులు గుండెబోయిన కోటేష్‌యాదవ్, నగేష్‌యాదవ్‌లు కోరారు. మంగళవారం హాలియాలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ పేద బడుగు, బలహీన వర్గాల అభ్యునతి, ఈప్రాంత అభివృద్ధి లక్ష్యంగా రాంమూర్తి యాదవ్ కృషి చేశారన్నారు. ఎస్ఎల్‌బీసీ లోలెవల్ కెనాల్‌ను తీసుకువచ్చి నియోజకవర్గంలో అనుముల, పెద్దవూర, నిడమనూరు, త్రాపురారం మండలాల్లోని బీడు భూములకు సాగునీరు అందించిన ఘనత అయనకే దక్కుతుందన్నారు. హాలియా ప్రదాన రహదారిలో 1995లో కోటి రూపాయల వ్యయంతో సీఈస రోడ్డు వేయించిన ఘనత కూడా రాంమూర్తియాదవ్‌దేనన్నారు. అయన విగ్రహా అవిష్కరణ కార్యక్రమానికి అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వారి వెంట రావుల శ్రీనివాస్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

**చిలుకూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**



మండలకేంద్రంలోని కొత్త చిలుకూరు అయ్యప్ప స్వాములకు కట్టెకొళ రమాదేవి వీరభాబు దంపతులు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఉన్న శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అర్చకులు వేణు గురుస్వామి మంగళవారం ఆంజనేయ స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజా కార్యరక్రమాలు నిర్వహించారు. అన్నప్రసాద వితరణ చేసిన దంపతులను అయ్యప్ప స్వాములు ఆశిర్వదించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు మాదారపు కొండల్ స్వామి, ముర్తాల వెంకట్ రెడ్డి స్వామి, కాంపాటి గుర్వయ్య స్వామి, ముక్కా లక్ష్మీనారాయణ స్వామి,గుండు వీరబాబు స్వామి, సోమయ్య స్వామి, రంజీత్ స్వామి, వెంకట్ స్వామి, యల్లయ్య స్వామి తదితరులున్నారు.

# గ్రంధాలయాలకు దాతలు సహకారం అభినందనీయం

–జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి బి.బాలమ్మ

**మునగాల ప్రభాతవార్త:** గ్రంధాలయాలకు దాతల సహకారం అభినందనీయమని జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి బి.బాలమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని గ్రంధాలయాల ఆధునీకరణ అభివృద్ధిలో భాగంగా గ్రంధాలయ సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రీడింగ్ రూమ్స్ పరిశీలించారు. సూర్యాపేట జిల్లాలోని మునగాల మండల పరిధిలోని మాధవరం, విజయ రాఘవాపురం, రేపాల, గ్రామాలలో ఇప్పటికే దాతల చేత నిర్మించినటువంటి భవనాలలో రీడింగ్ రూమ్స్ కు సరిపడా వసతుల కల్పన పరిస్థితులను సూర్యాపేట జిల్లా గ్రంధాలయ సంస్థలు ఏర్పాటుచేసి గ్రామాల్లో విద్యాభివృద్ధి మేధోశక్తి పొందెందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. గ్రంధాలయాలను గ్రామ గ్రామాలకు తీసుకుపోవాలనే అంశంలో ప్రభుత్వం సూచన మేరకు రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని, పాఠకులకు అందుబాటులో ఉండి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండి దాతల ద్వారా నిర్మించిన భవనాలలో రీడింగ్ రూమ్స్ ఏర్పాటుకి సిద్ధం చేసి ప్రతిపాదన పంపిస్తామని వారు



అన్నారు. గ్రంధాలయ అభివృద్ధికి దాతల సహకారం, తోడ్పాటుతో గ్రంధాలయ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతామని అన్నారు. అనంతరం శాఖ గ్రంధాలయం మునగాలలోని రికార్డులు పరిసర ప్రాంతాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయాధికారి దేవబత్తిని లలితాదేవి, ఆయా గ్రామాలలోని పెద్దలు, రీడర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఫీజు బకాయిలు విడుదల చేయాలని ధర్నా

నడిగూడెం,అక్టోబర్22,ప్రభాతవార్త :



పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. రాష్ట్రంలో బకాయి పడ్డ రూ.4,500 కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపకార వేత నాలు విడుదల కాగా ... విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. ఫీజు బకాయిలను విడుదల చేయకపోతే ఉద్యమిస్తామని అన్నారు. నిరుద్యోగులకు, నిరుద్యోగ భృతి ఇవ్వా లన్నారు. హాస్టల్ విద్యార్థులు మెస్ చార్జీలు పెంచి పక్కా భవనాలు నిర్మించాలని అన్నారు. విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అనంతరం తహసిల్దార్ సరితకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వంశీ, శ్రీధర్, శ్రీపతి, యశ్వంత్, లింగానాయక్, బన్ని, గణేష్, గోపి, నాగరాజు, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నడిగూడెం,అక్టోబర్22,ప్రభాతవార్త :



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఎస్సై అజయ్‌కుమార్ ఈ పోటీని ప్రారంభించి మాట్లాడారు. పోటీల్లో విద్యార్థులు పాల్గొని ప్రతిభను చాటుకోవాలని అన్నారు. మంచి విషయాలకు మొబైల్ ఫోన్‌ను వినియోగించాలని అన్నారు. మొబైల్ ఫోన్‌తో ఎన్నో విషయాలను తెలుసుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని అన్నారు. మొబైల్ ఫోన్ వాడకంతో కలిగే లాభాలు, జరిగే నష్టాలను వివరించారు. అవసరాలకు అనుగుణంగా మొబైల్ ఫోన్స్ వినియోగించాలని అన్నారు. 30 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణులు ఐక్యంగా ఉండాలి

కోదాడ ప్రభాతవార్త:

నాయి బ్రాహ్మణులు ఐక్యమత్యంగా ఉండి తమ హక్కులను సాధించు కోవాలని నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక కాబడింది. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులు అందరూ ఐకమత్యంగా ఉంటూ తాము అభివృద్ధి చెందుతూ సంఘ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సంఘ అధ్యక్షుడిగా ఆలేటి గోపి, ఉపాధ్యక్షులుగా పిన్నెల్లి మురళి, వినకొల్లు శ్రీను, ప్రధాన కార్యదర్శిగా సన్నాయిల వీరబాబు, గౌరవ అధ్యక్షులు గుడిమల్ల శ్రీహరిలను ఎన్నుకున్నారు. రెండు సంవత్సరాల పాటు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సురభి నరసయ్య, ఆలేటి సత్యనారాయణ, తాడేపల్లి గోవిందరావు, పాలూరి సత్యనారాయణ, ఆలేటి చిన్న సత్యనారాయణ, ఆలేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సార్ శంకరన్ జయంతి వేడుకలు

కోదాడ ప్రభాతవార్త:



గురుకుల పాఠశాలల సిద్ధాంత కర్త, భారత పౌర సేవకుడు సామాజిక కార్యకర్త ఎస్ఆర్ శంకరన్ జయంతి వేడుకలను స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వేరోస్ ఇంటర్నేషనల్ బల్గోరి దుర్గయ్య మాట్లాడుతూ.. ఎస్ఆర్ శంకరన్ ఒక బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో పోరాటం చేసిన గొప్ప మహనీయుడని అన్నారు. సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ అయిన ఎస్ఆర్ శంకరన్ ఆయన మరణం అనంతరం ఆయన బ్యాంక్ బ్యాలెన్స్ జీరోగా ఉండటం ఆయన అణగారిన వర్గాల కోసం చేసిన సేవలే నిదర్శనమని అన్నారు. శంకరన్ బడుగు బలహీన వర్గాలకు చేసిన కార్యక్రమాలను చూసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆయన జయంతిని పురస్కరించుకొని అక్షరం, ఆర్థికం, ఆయుధం అనే నినాదంతో స్వేరోస్ నెట్వార్క్‌ను స్థాపించి ఎంతో మందిని ఉన్నత పౌరులుగా స్వేరోస్ నెట్వర్క్ ద్వారా తీర్చిదిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంద శ్రీను, శిల్పి సుధాకర్, చడపంగు నాగార్జున, పాముల రాకేష్, చింత్రియాల అన్వేష్, చిరంజీవి, జ్యోతిరాణి, విజయ్, ఏసోబు, సంపత్, మనీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి


నడిగూడెం,అక్టోబర్22,ప్రభాతవార్త :



ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని రత్నవరం గ్రామంలో మంగళవారం జరిగిన మహాసభలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ కార్పొరేటర్లకు కేంద్ర ప్రభుత్వం మేలు చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధును వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు, ఫించన్లు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలన్నారు. గ్రామశాఖ నూతన కార్యదర్శిగా అన్నె బోయిన సైదులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీయం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ముత్యాలు, నాయకులు, ఏనుగుల వీరాంజనేయులు, ఉప్పలయ్య, శంకర్, వెంకటరాములు, పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం,అక్టోబర్22,ప్రభాతవార్త :



స్థానికంగా మంగళవారం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సూర్యాపేట ఆధ్వర్యంలో నడిగూడెంలో మంగళవారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వ హించారు. లయన్స్ క్లబ్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ మాట్లా డుతూ .. ఉచిత నేత్రవైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దృష్టి లోపం ఉన్న వారికి క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నా మని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 250 మందికి కంటి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఉప్పల రాజేంద్రప్రసాద్, ఏవో పటేల్ నర్సింహారెడ్డి, వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, పవన్‌కుమార్, కళాశాల ప్రిన్సిపల్ విజయ్‌నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన మందులు అందించాలి

**మునగాల ప్రభాతవార్త:** రైతులకు నాణ్యమైన మందులు అందించాలని కోదాడ ఏడిఏ ఎల్లయ్య అన్నారు. మునగాల మండలంలోని ఎరువులు పురుగు మందుల షాపులను మంగళవారం తనిఖీ చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన ఎరువులను, పురుగు మందులు మాత్రమే అమ్మాలని, రిజిస్టర్‌లను సరిగా నమోదు చేయాలని సూచించారు. వాతావరణం మార్పులతో కలుగుతున్న చీడపీడలు తెగుళ్ళకు సరైన మోతాదులో మందులు అందించాలన్నారు. నాసిరకమైన మందులు అందించినట్లయితే చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.రాజు, డీలర్లు ఉప్పల భీమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

**కోదాడ టౌన్,ప్రభాతవార్త:** కోదాడ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆ సంఘ కార్యాలయంలో జరిగిన ఈ కార్య క్రమంలో సంఘ అధ్యక్షులుగా



ఏ.గోపి, ఉపాధ్యక్షులుగా పి.మురళి, వి.శ్రీను, కార్యదర్శిగా వీరబాబులతో కూడిన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ కాలపరిమితి రెండు సంవత్సరాల పాటు ఉంటుందని తెలిపారు. ఐదు వందల సంఘ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఆ సంఘ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం





నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**కట్టంగూర్,అక్టోబర్ 22 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వరద, నారగూడెం, ఈదులూరు, మును కుంట్ల, కలిమెర, ముత్యాలమ్మగూడెం, దుగినవెల్లి,ఎరసానిగూడెం, బొల్లే పల్లిలో ఐకెపి, పిఎసిఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే వీరేశం ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాలలోనే ధాన్యం అమ్మి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని సూచించారు. అదేవిధంగా సన్నధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుంది అని తెలియజేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా చూడాలని ఆయా కేంద్రాల నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, డిపిఎం మార్కెటింగ్ అరుణ్‌కుమార్, మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మాజీ జడ్పీటిసి,పిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహా, జిల్లా కాంగ్రెస్ నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు, మాజీఎంపిపిలు రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్,కొండ లింగస్వామిగౌడ్,ఎపిఎం కస్తూరాజు సైదులు,సిసిలు కాడింగు శంకర్,వెంకన్న,మాజీ సర్పంచులు ఐతగోని నారాయణ,గడుసు సుధీర్‌రెడ్డి, బూరుగు శ్రీను,మాజీ ఎంపిటిసిలు వల్లపు శ్రీనివాస్‌రెడ్డి,పెద్ది యాదగిరి,మిట్టపల్లి శివ,మాద లింగస్వామి,చెరుకు సైదులు,పోలిశెట్టి వెంకటేశ్వర్లు,సుంకరబోయిన వెంకన్న, రెడ్డిపల్లి వీరస్వామి,ఐతగోని సైదులు,పిన్నపురెడ్డి మధురెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో సవాళ్లను ఎదుర్కోవాలి

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త*

నిత్య విద్యార్థులై సమాజంలో ఎదురవుతున్న సవాళ్లను స్వకరిస్తూ ఉత్తేజంగా నూతన ఆవిష్కరణల ద్వారా పరిష్కారానికై విద్యార్థులు ముందు కు నడవాలని అన్నారు మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్. మంగళవారం ఎంజియు సైన్స్ కళాశాల వేదికగా ప్రాచార్యులు డా॥ప్రేమ్ సాగర్ ఆధ్యక్షతన జరిగిన జాతీయ సైన్ దినోత్స వ కార్యక్రమానికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషన్ హైదరాబాద్ డిప్యుటీ డైరెక్టర్ డా॥ చల్లా సేరేష్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు. అధ్యయనం, పరిశీలనతలో నూతన ఆవిష్కరణలు ముందుకు సాగాలని అన్నారు. మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనవిధానాల కారణంగా ఎదుర్కొంటున్న ఆరోగ్య పరమైన సమస్యలను ఎదుర్కొవడానికి పరిశోధనలు సాగాలని క్యాన్సర్‌కు కారణమవుతున్న లెడ్ వాడకానికి ప్రత్యామ్నాయం కనుక్కోడానికి ప్రయత్నించాలని కోరారు. కార్యక్రమంలో ఆచార్యులు అలువాల రవి, కొప్పుల అంజిరెడ్డి, మద్దిలేటి, శివరాం, మాధురి, రామ్ చందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం,ఉత్సాహం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త*



క్రీడలు ఉత్సాహం, మానసిక ఉత్తేజానికి స్నేహభావానికి ఉపకరిస్తాయని ఎంజియు ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. మంగళవారం ఎంజియు అంతర్ విశ్వవిద్యాలయానికి అంతర్ విశ్వ ఇద్యాలయాల తైక్వాండో పోటీల్లో ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులను ఆయన అభినందించి మంచి ప్రదర్శన ఇవ్వాలని అన్నారు. విశ్వవిద్యాలయంలో అధునాతన క్రీడా ప్రాంగణాన్ని ఉపయోగించుకుని విద్యార్థులు శారీరక మానసిక ఆరోగ్యంతో మంచి పౌరులుగా మలుచుకోవాలని సూచించారు. వివిధ కేటగిరీల్లో ఎంపికైన పురుషులు నవంబర్ 6 నుండి 9 వరకు, మహిళా క్రీడాకారులు నవంబర్ 12 నుండి 15 వరకు అమృత్ సర్‌లోని శ్రీ గురునానక్ దేవి విశ్వవిద్యాలయం వేదికగా జరుగనున్న పోటీల్లో ఎంజియుకు ప్రాతినిధ్యం వహిస్తారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, స్పోర్ట్స్ సెక్రటరి డా॥హరీష్ కుమార్, డా॥మురళి, డా॥శ్రీనివాస్ రెడ్డి, రెడ్యానాయక్ తదితర అధ్యాపకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## నూతన సాంకేతికతపై దృష్టి సారించాలి

*కోదాడ టౌన్,ప్రభాతవార్త:*



కాలాంగులంగా సాంకేతిక అంశాలలో వస్తున్న మార్పులకు అనుగుణంగా టెక్నాలజీపై అవగాహన కలిగి ఉండడాలని ఎల్ఐసీ సీనియర్ మేనేజర్ భాను కిరణ్ పేర్కొన్నారు. భీమా రంగంలో కేంద్రం ఇటీవల తీసుకువచ్చిన మార్పులపై ఎల్ఐసి ఏజెంట్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. లియోఫీ కార్యాలయంలో మోహన్ రెడ్డి అధ్యక్షులు జరిగిన ఈ సమావేశంలో సీకేవైసీ ఆనంద్ యాప్‌లపై పలు అంశాలను ఏజెంట్ వివరించారు.

## తనయుని పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త*

తన కుమారుడు సోమ సాయి అక్షిత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పట్టణానికి చెందిన సోమ యుగంధర్ రెడ్డి మాధవి దంపతులు నార్కట్‌పల్లి పట్టణంలో నిరుపేదలకు బాటసారులకు అన్నదాన ం చేస్తున్న మనం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా మంగళవారం 100 మంది నిరుపేదలు, బాటసారులకు అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంతమందికి కడుపునిండా అన్నం పెడుతున్నదుకు సంతోషంగ ఆఉందని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ పాశం గోపాల్ రెడ్డి, సామ నరేందర్ రెడ్డి, సోమ మధుసుధన్ రెడ్డి, సోమ కొండల్ రెడ్డి, పైళ్ళ సాయిప్రకాష్ రెడ్డి, లింగారెడ్డి, పెద్దింటి అనిల్ రెడ్డి, ఎడమ సత్తయ్య, కొప్పు నాగరాజు, జక్కలి రవి తదితరులు పాల్గొన్నారు. తమ సంస్థ ద్వారా నిర్వహించే కార్యక్రమానికి దాతగా సహకరించిన యుగంధర్ రెడ్డి దంపతులకు సంస్థ నిర్వాహకులు దైద నాగరాజు కృతజ్ఞతలు తెలిపి, ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో భాగస్వాములై నిరుపేదల ఆకలిని తీర్చడంలో తోడ్పడాలని కోరారు.

# రేపు సూర్యాపేట గవర్నర్ రాక



వివిధ శాఖల అధికారులు సమాచారంతో సిద్ధంగా ఉండాలి

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రభాతవార్త, సూర్యాపేట :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 24వ తారీఖున ఉదయం 10 గంటలకు రాష్ట్ర గవర్నర్ పర్యటన ఉన్నందున అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలను పిపిటి ద్వారా గవర్నర్కు వివరించాలని కలెక్టర్ తెలిపారు. గవర్నర్ తిలకించుటకు ఐదు స్టాళ్లను ఏర్పాటు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు ఉదయం 10.30 గంటల నుండి 11.30 గంటల వరకు జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమం ఉంటుందని ఆ తరువాత శాఖల వారీగా తమ లక్ష్యాలను గవర్నర్కు వివరించాల్సి ఉంటుందని అందరి అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు జిల్లాకు చెందిన వివిధ కళాకారుడు కవులతో పరిచయ కార్యక్రమం ఉంటుందని దానికి తగ్గ ఏర్పాట్లు చేయాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ వి అప్పారావు డిఇఓ అశోక్ భీమన్న చో కోటాచలం సివిల్ సప్లై అధికారి డి రాజేశ్వర్ కల్లెక్టరేటేవో సుదర్శన్ రెడ్డి డిపిఓ నారాయణరెడ్డి అసిస్టెంట్ కమిషనర్ లేబర్ జి నారాయణస్వామి డిడబ్ల్యువో కె నరసింహారావు ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లత డిజిడివో శంకర్ ఈ పంచాయితీ రాజ్ కే మాధవి మిషన్ భగీరథ అధికారులు శ్రీనివాస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం


*తుంగతుర్తి 22 ప్రభాతవార్త*

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను విద్యార్థులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మంగళవారం గానుగుబండ ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను గ్రామస్తులు ఉపాధ్యాయులు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ప్రదానోపాధ్యాయురాలు లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజమేనని అన్నారు. ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేసిన మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు శ్యాంసుందర్, ఫిరోజ్‌లను విద్యార్థులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, మల్లేష్, అంగన్‌వాడీ టీచర్ శోభ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సాగర్‌లో కొనసాగుతున్న నీటి విడుదల

నాలుగు క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల



**నాగార్జునసాగర్ 22 ప్రభాతవార్త** బహుళార్ధ ప్రాజెక్టుగా పేరుగాంచిన నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు మంగళవారం నాడు వరద నీరు వచ్చి చేరుతుండడంతో నాలుగు క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నట్లు సాగర్ డ్యాం అధికారులు తెలిపారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నాలుగు గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి 31 వేల 836 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు గాను ప్రస్తుతం 588.70 అడుగులుగా ఉంది. ఇది 312.0450 టిఎంసిలు కాగా ప్రస్తుతం 308.1702 టిఎంసిలు నమోదైంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తిని చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్ ప్రాజెక్టుకు 80,362 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా అంతే మొత్తంలో ఔట్ ఫ్లోగా 80,362 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని ప్రాజెక్టు అధికారులు పేర్కొన్నారు.

# మోడి కుటుంబంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

....కొనసాగుతున్న బిజెపి సభ్యత్వ నమోదు

...శివర్ల రమేష్



**చింతపల్లి,22అక్టోబర్,ప్రభాతవార్త:** భారతదేశ ఔన్నత్యాన్ని పటంలో అగ్రస్థానంలో నిలబెట్టడం కోసం అహర్నిషలు పని చేస్తున్న నరేంద్రమోడి కుటుంబంలో చేరి నరేంద్రమోడికి మద్దతుగా ప్రతి ఒక్కరు నిలబడాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అన్నారు.చింతపల్ల మండల కేంద్రంలో భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు " నమో" స్టాల్ కార్యక్రమం రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్విరామంగా రెండోరోజు కొనసాగుతోంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ విశ్రాంతిలేకుండా భారతదేశ ప్రజల కోసం పని చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ దేశాన్ని ఒక అగ్రగామిగా ఉస్తున్న ప్రధానికి మద్దతుగా ప్రతి ఒక్క భారతీయుడు 8800002024నెంబర్‌కు మిస్టకాల్ ఇచ్చి మద్దతు ఇవ్వాలని ,తద్వారా మన దేశాన్ని,ధర్మాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.దేశంలో కొన్ని శక్తులు దేశాన్ని ముక్కలుగా విభజించాలని చూస్తున్నాయని,అవి గమనించి మనం ఎప్పటికప్పుడు అప్రత్తంగా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయుడిపై ఉందని, ప్రధానమంత్రి నరేంద్రమోడికి మద్దతు ఇచ్చి అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ఉన్నదని రమేష్ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్,మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్,జిల్లా నాయకులు మసాని సైదులు,ఎండి జహంగీర్, గంగలా వెంకటయ్య,బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్‌గౌడ్,గడ్డి మహేందర్,మొగిలమోని రాజు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ పాస్ నమోదు చేయకుండా ఎరువులు విక్రయిస్తే చర్యలు

...పాల్వాయి శ్రవణ్‌కుమార్



**చింతపల్లి,22అక్టోబర్,ప్రభాతవార్త:** ఈపాస్ ద్వారానే ఎరువులు విక్రయించి అమ్మకాల్లో ,స్టాక్ నిల్వలో డీలర్లు పారదర్శకత పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ అన్నారు.చింతపల్లి మండలం లోని ఎరువుల దుకాణాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్‌లు,బిల్లులు పరిశీలించారు.ప్రతి ఒక్క ఫెర్టిలైజర్ డీలర్ అమ్మిన ఎరువులను తమ వద్ద ఉన్న ఈపాస్ మిషన్‌లో నమోదు చేయాలని అన్నారు.ప్రతీది రికార్డులో నమోదు చేసుకోవాలని డీలర్లకు సూచించారు.నాణ్యత లేని ఎరువులు ,విత్తనాలు,పురుగుల మందులు అమ్మిన డీలర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రైతులు అధీకృత లైసెన్స్ పొందిన డీలర్లవద్దనే ఎరువులు ,విత్తనాలు,పురుగుల మందులు కొనుగోలు చేయాలని సూచించారు.ప్రభుత్వ గుర్తింపు పొందిన ఎరువులు ,విత్తనాలు,పురుగుల మందులను మాత్రమే అమ్మాలని అన్నారు.ఎరువులు దుకాణాల్లో ధరల పట్టికను ప్రదర్శించాలని తెలిపారు.రైతులు కొనుగోలు చేసిన ఎరువులకు సంబంధించి బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.రబీ పంటకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే తీసుకొని రైతులకు విక్రయించాలని అన్నారు.వారి వెంట చింతపల్లి మండల వ్యవసాయ అధికారి పొలిశెట్టి శ్రావణ కుమారి ఉన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి

*మునగాల ప్రభాతవార్త:*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యవసర వస్తువులు ధరలను వెంటనే తగ్గించాలని తహసిల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందించారు. మంగళవారం సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతు భరోసా పేరుతో రైతులకు సహాయం చేస్తామని వాగ్దానం చేసిందని, రైతులకు రుణమాఫీ ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని అర్హత ఉండి కూడా రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందుతున్నారని ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, కమిటీ సభ్యులు దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి, కృష్ణారెడ్డి, సతీష్, జానయ్య, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వినోద్, పేరేలి ఎంకన్న, గడ్డం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# డిండి యువత చేయూత

*డిండి,అక్టోబర్ 22,ప్రభాతవార్త*




డిండి యువత చేయూత అనే నినాదంతో డిండిలో ఎవరు మృతిచెందిన కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరికి ఏదో ఒకరంగా సహకరించాలన్న లక్ష్యంతో ఏర్పాటైన డిండి యువత చేయూత సభ్యులు మంగళవారం డిండికి చెందిన ముస్లింకుటుంబానికి చెందిన హమీద్ అనేవ్యక్తి మృతిచెందడంతో రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈకార్యక్రమంలో పున్న దినేష్,బాదమోని శ్రీనివాస్‌గౌడ్,ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం, నూకం వెంకటేష్,పున్న లక్ష్మణ్,గుర్రం రాకేష్,అబ్దుల్ ఖయ్యుమ్,నూనె జనార్ధన్,కొంపెల్లి వేణుగోపాల్,కొత్ర మధు,దుబ్బ రవి,గుర్రం శేఖర్, కటికర్ల లింగమయ్య,డిజె మల్లేష్,మునగపాటి శ్రీను,చింతపల్లి నరేష్, బిక్కుమండ్ల రంగయ్య,నూకం ఆంజనేయులు,బొల్లే శైలేష్, పులిగిల్ల శ్రీపతిరావు, రమేష్ గోల్డ్,మాడిశెట్టి సత్యం(ఎస్ఐ) తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు అభినందనీయం

మత్స్య సొసైటీ చైర్మన్ మేకల కాశన్న



**డిండి,అక్టోబర్ 22,ప్రభాతవార్త** మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు తన తండ్రి, మాజీ వార్డుసభ్యులు దివంగత కటికర్ల చెన్నయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, జర్నలిస్టు కటికర్ల లింగయ్య విద్యార్థులకు వివిధ ఉపకరణాలను అందజేయడం ఎంతో అభినంద నీయమని డిండి మత్స్య సొసైటీ చైర్మన్,మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు మేకల కాశన్న పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం డిండి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థి,విద్యార్థులకు నోటుపుస్తకాలు,పెన్నులు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు కటికర్ల లింగమయ్యను అభినందించారు. ఈసంద ర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు, మాడుగుల జంగయ్య,కటికర్ల పర్వతాలు,ఎం.ఏ.ఖలీమ్ పాల్గొన్నారు.



మునుగోడు వార్త

# సిపిఎం మండల మహాసభలను జయప్రదం చేయండి

...కర్నాటి మల్లేశం



**చండూరుగట్టుప్పల్,22అక్టోబర్,ప్రభాతవార్త:** సిపిఎం గట్టుప్పల్ మండల మహాసభలను ఈ 24వ తారీఖున గట్టుప్పల్‌లో నిర్వహించనున్నట్లు ,ఈ మహాసభలో పలువురు పార్టీ ప్రముఖులు పాల్గొంటారని,మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం నల్లగొండ జిల్లా సభ్యులు కర్నాటి మల్లేశం పిలుపునిచ్చారు.మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ మహాసభలకు రాష్ట్ర కమిటి సభ్యులు,మిర్యాలగూడ మాజి ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి,జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుదాకర్‌రెడ్డి,జిల్లా కార్యదర్శివర్గ సబ్యులు బండ శ్రీశైలం,సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు నారి ఐలయ్య పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల్ టౌన్ కార్యదర్శులు కర్నాటి సుధాకర్, కర్పాటి వెంకటేశం, మండల కమిటి సభ్యులు కక్కునూరు నగేష్,నాయకులు బుచ్చిరెడ్డి,ఖమ్మం చిన్న యాదయ్య, నల్లవెల్లి భిక్షం,ముసుకు బుచ్చిరెడ్డి,కర్నాటి యాదయ్య, పాల్గొన్నారు.

# డిఏ,పిఆర్‌సి పెండింగ్ బిల్లులను తక్షణమే పరిష్కరించాలి

*చింతపల్లి,22అక్టోబర్,ప్రభాతవార్త:*



డిఏ,పిఆర్‌సి పెండింగ్ బిల్లుల తక్షణ పరిష్కారం కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాద్యాయ సంఘం రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు జెడ్పీ హెచ్ఎస్ వెంకటేశ్వర్ నగర్,చింతపల్లి,గడియగౌరారం ,యుపిఎస్ నెల్వలపల్లి ఉపాద్యాయిని,ఉపాద్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి మంగళవారం తమ నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపియుఎస్ చింతపల్లి మండల అధ్యక్షులు సొనగంటి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి శివకోటి కిరణ్‌కుమార్‌లు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాద్యాయులకు చెల్లించాల్సిన 5డిఏలు,ఏరియర్స్ పెండింగ్ బిల్లులు,మెడికల్ బిల్లులు వెంటన చెల్లించాలని ,పిఆర్‌సిని తక్షణమే అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపియుఎస్ నాయకులు వినోద్,నెలంటి వెంకటేశ్వర్లు,ఆయా పాఠశాలల ఉపాద్యాయిని, ఉపాద్యాయులు, ప్రధానోపాద్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పిఎస్ మండల కమిటీ ఎన్నిక

*చింతపల్లి,22అక్టోబర్,ప్రభాతవార్త:*

ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పిఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు వింజమూరు కృష్ణయ్య మాదిగ ఆధ్వర్యంలో చింతపల్లి మండలంలోని మార్కెట్ యార్డులో ఎమ్మార్పిఎస్ మండల కమిటీ ఎన్నిక జరుగుతుందని మండల ఉపాధ్యక్షులు ఆరెకంటి యాదగిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఎన్నికకు ఎమ్మార్పిఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ హాజరవుతున్నారని తెలిపారు.గ్రామాలలో వివిద హోదాలలో ఉన్నటువంటి మాదిగ సోదరులు సకాలంలో విచ్చేసి దళిత మాదిగ జాతికోసం, అనునిత్యం శ్రమిస్తారని , వర్గీకరణను అములు చేయడంకోసం తమ వంతుగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ,మంద కృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడిచి సూచనలు ,సలహాలు ఇవ్వాలని కోరారు.

# ప్రజల కోసం పోరాడేది కేవలం సిపిఐ(ఎం) మాత్రమే





*నార్కట్‌పల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త*

అధికారంలోకి వచ్చిన పార్టీలు ప్రజలకోసం ఏమి చేశాయో బహిరంగంగా తెలపాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండలంలోని యల్లారెడ్డి గూడెం గ్రామంలో ఆశాఖ 15వ మహాసభ దండు రవి అధ్యక్షతన స్థానిక వినాయక గార్డెన్ ఫ ంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.మోడీ భారతదేశానికి కీర్తి ప్రతిష్ట ఎం సాధించారో చేప్పాలని , పండించిన పంటకు గిట్టుబాటు ధర ప్రకటించాలని వ్యవసాయ రంగంలో 60 లక్షల కోట్ల రూపాయలు ఆదాయం మోడీ ప్రభుత్వం అకౌంట్లో ఉందని , నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 370 రోజులు రైతులు ఢిల్లీలో ధర్నా నిర్వహించారని, ఆ పోరాటంలో రైతులు 700 మంది మరణించారని , పోరాటంలో రైతులు విజయం సాధించి బిజెపి ప్రభుత్వం మెడలు వంచారని గుర్తు చేశారు.కార్మిక చట్టాలను రద్దు చేయడం వలన కార్మికులు పూర్తిగా నష్టపోతున్నారని, ఎల్ఐసిని ప్రైవేటు శక్తులకు కట్టబెట్టడం, రైల్వే రంగాన్ని 47 శాతం ప్రైవేటు రంగానికి కట్టబెట్టడం, 27 రకాల ప్రభుత్వ బ్యాంకులను కార్పొరేట్‌లో విలీనం చేయడం వంటి అనేక విషయాలలో దేశ ప్రజలకు అన్యాయం జరిగిందే తప్ప ఎక్కడా కూడా లాభం జరగలేదని ఆయన అన్నారు.ప్రతి నిత్యం ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎండకడుతూ ప్రజల పక్షాన పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ(ఎం) అని ఆయన అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు రైతు భరోసా విడుదల చేయలేదని, ఇందిరమ్మ ఇండ్లను కూడా అందజేయలేదని వెంటనే ఇచ్చిన హామీలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.కార ్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మాజి వైజ్ ఎంపిపి కల్లూరి యాదగిరి, చింతపల్లి బయ్యన్న, కుమ్మరి శంకర్, దండు శంకర్, అంతటి సత్యనారాయణ, దండు శంకరయ్య, బొల్లెద్దు సైదులు, చలపతి రడెడ్డి, శ్రీను, హుస్సేన్, భాష, ఎనుగుల శంకర్ , నంద్యాల నర్సిరెడ్డి, మాదగోని సైదులు, శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాల పెంపుతోనే నాణ్యమైన పరిశోధనలు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త*



మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని నాణ్యమైన పరిశోధనలు జరగాలని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు.మంగళవారం మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఐసిఎస్ఎస్ఆర్ సహకారంతో సోషల్ సైన్సెస్ విభాగాలలో పరిశోధన పద్ధతులపై డిసెంబర్ 12 నుండి 22 వరకు తలపెట్టిన 10 రోజుల శిక్షణ తరగతుల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.ఈ తరగతులలో దేశవ్యాప్తంగా యుజిసి గుర్తింపు పొందిన సంస్థల్లో యువ అధ్యాపకులు మరియు పరిశోధకులకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు కోర్సు కోఆర్డినేటర్ ఆచార్య అలువాల రవి అన్నారు.దేశవ్యాప్తంగా నిష్ణాతులైన అధ్యాపకులు శిణనలను ఇవ్వన్నుట్లు వారు తలెఇపారు.పరిశోధన ప్రాధమిక అంశాలు, విశ్లేషణ పద్ధతులు తదితర 17 అంశాలపై తరగతులు నిర్వహించబడతాయని వారు తెలిపారు.కార్యక్రమ సహసంచాలకులుగా డా॥మిరియాల రమేష్, ఆచార్య బి.సరిత, డా॥మారం వెంకట రమణారెడ్డి వ్యవహరిస్తారు.కార్యక్రమంలో డా॥మారం వెంకట రమణారెడ్డి, డా॥మిర్యాల రమేష్, ఆచార్య శ్రీలక్ష్మి, సురేష్ రెడ్డి, ప్రవళిక, లక్ష్మీ ప్రభ, సబీనా హెరాల్డ్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## మల్లయ్య మృతదేహానికి కంచర్ల ఘన నివాళి

రూ. 20 వేలు నగదు అందజేత



**చిట్యాల రూరల్, అక్టోబర్, 22, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పాలకూరి మల్లయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి మంగళవారం ఆ గ్రామానికి వెళ్లి మలన్లయ్యగౌడ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి రూ. 20 వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయన వెంట మాజీసర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య గౌడ్, సీనియర్ నాయకులు సుంకరబోయిన నరసింహ, బొబ్బలి నరసింహ తదితరులు ఉన్నారు.

## వినేష్ కుటుంబానికి హనుమాన్ యూత్ చేయుత

**చిట్యాల రూరల్, అక్టోబర్, 22, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామానికి చెందిన అవిశెట్టి శంకరయ్య కుమారుడు అవిశెట్టి వినేష్ ఈ నెల 13న విద్యుదాఘుతంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి హనుమాన్ యూత్ అసోసియేషన్ గుండ్రాంపల్లి సభ్యులు బాసటగా నిలిచారు. మంగళవారం హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆ గ్రామంలోని వినేష్ నివాసానికి వెళ్లి అతడి తల్లిదండ్రులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. యూత్ తరుపున రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించి ఉదారతను చాటుకున్నారు. యూత్ సభ్యులను చూడగానే వినేష్ తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. అలాగే గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బొడిగె (బక్కశెట్టి) లింగస్వామి బాధిత కుటుంబానికి బియ్యంను అందజేశారు.

## జాతీయ గణిత దినోత్సవ నిర్వహణ

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త** ఈ నెల 24వ తేదీన జాతీయ గణిత దినోత్సవాన్ని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంలో గణిత విభాగం ఆధ్వర్యంలో అధ్యాపకుల సహకారంతో నిర్వహించడానికి తెలంగాణ రాష్ట్ర సాంకేతిక సంస్థ సుముఖత తెలుపుతూ సహకారం తెలిపిందని ఆ విభాగం అధిపతి డా॥మద్దిలేటి పసుపుల తెలిపారు.కార్యక్రమంలో భాగంగా గణిత మరియు ఇతర విభాగాలలో విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన మరియు క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు ఈ నెల 24న జరుగు కార్యక్రమంలో విసి చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని తెలిపారు.




## మున్సిపల్ చైర్మెన్‌ను సన్మానించిన మహిళ సంఘం నాయకులు

*నకిరేకల్ 22 ప్రభాతవార్త*



నకిరేకల్ మున్సిపాలిటీ నందు జరిగిన టిఎల్ఎఫ్ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్‌గా ఎన్నికైన తర్వాత రజిత-శ్రీనివాస్‌గౌడ్ మొదటిసారిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మెప్మా డిఎంసి శివాజీ, ఏడిఎంసి పద్మ, అదేవిధంగా మహిళ సంఘాల అధ్యక్షురాళ్లు మరియు మహిళ సంఘాల ఆర్‌పిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో చైర్మెన్ రజిత-శ్రీనివాస్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు. ఆ తర్వాత మహిళ సంఘాల ఆర్పిలు, మహిళ సంఘాల అధ్యక్షురాళ్లు వారి సమస్యలను ప్రతి నెల ఏర్పాటు చేసే సమావేశానికి కావాల్సిన వసతిని ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి చైర్మెన్ సానుకూలంగా స్పందించి మన శాసన సభ్యులు వేముల వీరేశంతో ఈ సమస్యను తెలియజేసి సమావేశానికి కావాలసిన వసతిని ఏర్పాటు చేయిస్తామని తెలియజేశారు.

## ఎంఈఓకు ఘన విడ్కోలు

*చిట్యాల 22 ప్రభాతవార్త*



గత ఆరు సంవత్సరాలుగా మండల విద్యాధికారిగా విధులు నిర్వర్తించిన కూకట్ల నరసింహకు పిఆర్ టియు టిఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘన విడ్కోలు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సైదానాయక్, సంఘం రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షుడు కందిమల్ల కృష్ణారెడ్డి, బాదం బిక్షపతి, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు చిలుకరాజు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు శరత్, మండల శాఖ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నర్సిరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు అంబటి సత్తయ్య, సైదులు, విజయకుమార్ తదితరులు ఉన్నారు.

## రెండు లక్షల రుణమాఫీ కాని రైతులకి వెంటనే రుణమాఫీ చేయాలి

**కేతేపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**




కేతేపల్లి మండలం కేంద్రంలోని సిపిఐఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ మండల కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేశామని చెబుతున్నప్పటికి అందరికీ అమలు కాలేదని అన్నారు. ఇంకా రుణమాఫీ కానటువంటి రైతులు చాలా మంది రుణమాఫీ కోసం ఎదురు చూస్తూ ఉన్నారు. అందుకే రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరియు రైతు భరోసా రెండు కార్లకి ఇవ్వాలి అన్ని సన్న రకం ధాన్యంతో పాటు దొడ్డు రకం ధాన్యానికి కూడా బోనస్ చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, కోట లింగయ్య, వంగూరి వెంకన్న, పెరిక మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి (బుధవారం) సాయంత్రంలోగా జిల్లాలో ప్రతిపాదించిన అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

మంగళవారం ఆయన వివిధ అంశాలపై జిల్లా, మండలస్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వానకాలం ధాన్యం కొనుగోలుకు జిల్లాలో 375 కేంద్రాలు ప్రారంభించేందుకు ప్రతిపాదించడం జరిగిందని వాటన్నింటిని బుధవారం సాయంత్రం లోగా ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. 17 శాతం లోపు తేమ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్ని కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు, తూకం కొలిచే యంత్రాలు, తేమ యంత్రాలు, ఇతర అన్ని సౌకర్యాలు ఉండాలని వర్షానికి ధాన్యం తడవకుండా చూసుకోవాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు వారి పరిధిలోని పత్తి కొనుగోలు కేంద్రాలను తక్షణమే తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అంతేకాక ఆయా ప్రాంతాలలో పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన విషయాన్ని మీడియా ద్వారా రైతులకు తెలియజేయాలని చెప్పారు. ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర రూ.7521కు మించి ప్రైవేట్ కొనుగోలు కేంద్రాలలో ధర వస్తున్నట్లయితేనే రైతులు అక్కడ అమ్ముకోవచ్చని మద్దతు ధర కంటే తక్కువగా ఎవరు అమ్మాల్సిన అవసరం లేదని అందువల్ల పత్తి రైతులు కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలకే పత్తిని తీసుకరావాలని కలెక్టర్ కోరారు. సామాజిక ఆర్థిక గణనలో భాగంగా గణకులను పర్యవేక్షకులను తక్షణమే గుర్తించాలని అన్ని శాఖల నుండి అధికారి స్థాయి ఉద్యోగులను సూపర్వైజర్లుగా ఇతర ఉద్యోగులను గణకులుగా తీసుకోవాలని ఉపాధ్యాయులను సోషియ ఎకనామిక్ సర్వే విధులకు తీసుకోవద్దని అవసరమైతే 25 శాతం మాత్రమే తీసుకోవాలసి ఉంటుందని స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు గ్రామాలలో సీజనల్ వ్యాధులు పారిశుద్ద్యం, మొక్కల పెంపకంపై దృష్టి పెట్టాలని ఈ



శుక్రవారం గ్రామాలలో వీటిని తనిఖీ చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా అన్ని స్థాయిల్లో పరిష్కరించి లబ్దిదారులకు చెక్కులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ-2025 ముందస్తు కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 29న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నందున పెండింగ్‌లో ఉన్న 6,7,8 పారాలను వెంటనే పరిష్కరించాలని జిల్లాలో సుమారు 14 వేల వరకు వివిధ ఫారాలు పెండింగ్‌లో ఉన్నాయని ఈ నెల 26 లోగా వాటిని పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిలకు సంబంధించి శనివారం లోపు అర్హులైన ప్రైవేట్, ప్రభుత్వ టీచర్లలందరు ఆన్‌లైన్ ద్వారా ఫారం-19 లో దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై డిఈఓ, ఎంఈఓలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం ఆర్డీవోలు, తహసీల్దార్లు దరఖాస్తులపై విచారణ నిర్వహించి వాటిని పరిష్కరించాలని చెప్పారు. ఎల్ఆర్ఎస్‌లో భాగంగా పట్టణ ప్రాంతాలలో ఈ శనివారం లోపు దరఖాస్తులన్నింటిని పరిష్కరించాలని అలాగే గ్రామీణ ప్రాంతాలలో సైతం ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. వచ్చే గురువారం నాటికి మొత్తం దరఖాస్తులు పరిష్కరించాలని ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఎంఈఓలు తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# శిధిలావస్థలో బొల్లేపల్లి జిల్లా పరిషత్ స్కూల్

## -పరిశీలించిన కనుకుంట్ల బాబురావ్ బృందం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భువనగిరి మండలం బొల్లేప్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ శిధిలావ్థలో ఉండి కొంత భాగం కూలడంతో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు కనుకుంట్ల బాబు రావ్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో చర్చించారు. స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఆపాయం జరగకుండా చూడాలని గ్రామ పెద్దలమందరం కలిసి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత తొందరగా నూతన పాఠశాల భవనాన్ని ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ విద్యా కమిటీ చైర్మన్, లోజ్ హరిశంకర్, జిట్టా కృష్ణారెడ్డి, నాంపల్లి మల్లేశం, పంజాల సత్యనారాయణ, మాద సత్యనారాయణ, గండికోట యాదగిరి, ఎండి.సలీం, వరికుప్పల ఇంద్రసేన, రావి హేమంత్ రెడ్డి, బోళ్ల లింగస్వామి, యూత్ కాంగ్రెస్ నాయకులు కనకుంట్ల కొండల్, చిన్న పాక బాలస్వామి, కనకుంట్ల సురేష్, సందల మహేష్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



# ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను మార్చాలి

*చౌటుప్పల్, అక్టోబర్ 22 పభాతవార్త*

ట్రిపుల్ఆర్ ఉత్తర భాగంలో సైతం అలైన్‌మెంట్‌ను మార్చి 40 కిలో మీటర్ల మేర విస్తరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ట్రిపుల్ ఆర్ భూ బాదితులు, ప్లాట్లు కోల్పోయే బాదితులు మంగళవారం రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలను వేర్వేరుగా కలిసి విన్నవించారు. మంత్రి వెంకట్‌రెడ్డిని కలిసిన సమయంలో అంతా సిఎం రేవంత్‌రెడ్డి చూసుకుంటారని చెబుతూ బాదితులను దాటవేస్తూ వెళ్లిపోవడంతో ఆగ్రహించిన భూ నిర్వాసితులు ఓ దశలో మంత్రి డాం..డాం.. అంటూ భారీ ఆందోళన చేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో విలువైన భూములను రైతులు కోల్పోవడంతో బిచ్చగాళ్లుగా మారుతారని, బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని జిల్లాలోని రాయగిరి, జగ్వేల్, చౌటుప్పల్ ప్రాంతాలకు చెందిన భూ నిర్వాసితులు కలిసి అలైన్‌మెంట్ మార్చాలని, లేదా బహిరంగ మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించాలని విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తాను నష్టపోయే రైతులకు న్యాయం చేయిస్తానని, అతి త్వరలోనే సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, సిపిఎం నాయకులు బూర్గు కృష్ణారెడ్డిలతో పాటు పెద్ద ఎత్తున భూ నిర్వాసితులు, మహిళా రైతులు తదితరులున్నారు.



# 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు పరిహారం అందించాలి : సిపిఎం

*చౌటుప్పల్, అక్టోబర్ 22 పభాతవార్త*

భూ సేకరణ 2013 చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు పరిహారం అందించి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భూ బాదితులకు న్యాయం జరిగేంత వరకు ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. రాగీరు కిష్టయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాషా, బూర్గు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, తడక మోహన్, బొజ్జ బాలయ్య, చింతల సుదర్శన్, కొండె శ్రీశైలం, పొట్ట శ్రీను, మీసాల శ్రీను, పల్లె శివ, ఆదిమూలం నందీశ్వర్, సబిత, పద్మ, చ్నెనబోయిన వెంకటేశం, బోయ యాదయ్య తదితరులున్నారు.



# ప్రబలుతున్న డయేరియా ..

## - భయాందోళనలో ప్రజలు
## - డయేరియా అదుపు చేయడంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టం
## - మంత్రి ఉత్తమ్ దృష్టికి వెళితే గానీ కదలని జిల్లా వైద్య అధికారులు
## - తాత్కాలికంగా బాధితులకు చికిత్స కొరకు బెడ్ల ఏర్పాటు

*చింతలపాలెం అక్టోబర్ 22 ప్రభాతవార్త*

మండలకే ం ద్రంలో డయేరియా ప్రబలుతుండటంతో గ్రామ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. గత కొన్ని రోజుల నుండి డయేరియా గ్రామంలో విజృంభిస్తుంది. గ్రామంలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య అధికారులు అందుబాటులో ఉంటున్నప్పటికీ చికిత్సలు నామమాత్రంగానే నిర్వహిస్తున్నారని గ్రామస్థులు,డయేరియా బాధితులు తెలిపారు. ఒక వీధిలో ప్రారంభమైన అతిసార వ్యాది మరో వీధికి



శరవేగంగా వ్యాప్తి చెందుతుంది. సోమవారం ఇద్దరికి పరిస్థితి విషమించింది. మంగళవారం మరొకరికి పరిస్థితి విషమించడంతో 108 వాహనంలో హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. డయేరియా ప్రారంభంలో వైద్య సిబ్బంది కట్టుదిట్టంగా చర్యలు చేపట్టడంలో ఒక రకంగా విఫలమైందనే చెప్పాలి. సుమారు 15 రోజుల తర్వాత గ్రామంలో డయేరియా కేసులు ఎంతకూ తగ్గుముఖం పట్టకపోవడం ఏంటి అని వైద్యాధికారులు తీవ్ర ఆలోచనలో పడ్డారు.మంత్రి దృష్టికి పోవడంతో కదిలిన యంత్రాంగం....ఈ విషయమై మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిరెడ్డి ఇంద్రారెడ్డి, సిపిఐ నాయకులు ఉస్తేల నారాయణరెడ్డి కలిసి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా జిల్లా వైద్యా అధికార యంత్రాంగం కదిలింది. చింతలపాలెం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్త్ కా ్యంప్‌ను జిల్లా సర్వేలెన్స్ అధికారిణి షేక్ నాజియా సందర్శించి గ్రామంలో ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అతిసార నియంత్రణకు వ్యకి_్తగత పరిశుభ్రత ప్రాముఖ్యం అని,గ్రామంలోని ఎంఆర్‌సి భవనంలో బెడ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రామంలో వాటర్ శాంపిల్ ్సను పరీక్షలకు పంపామని వాటి ఫలితాలు వచ్చాక ఎక్కడ వాటర్‌కలుషితం అవుతుందో తెలుసుకుంటామని అన్నారు. చల్లని పదార్ధాలు ఎక్కువగా తినవద్దని, కాచిన నీరు, వేడి పదార్దాలు తినాలన్నారు. డయేరియా పూర్తిగా అదు పు లోకి వచ్చే వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆమె తెలిపారు. ఆమె వెంట డిప్యూటి డిఎంహెచ్‌వో నిరంజన్, జిల్లా స్టాటికల్ అధికారి కొంపెల్లి మచ్చయ్య, ఎపిడిమియాలజిస్ట్ సతీష్, మెడికల్ ఆఫీసర్ సీతా మహాలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి సచిన్, సిహెచ్‌వో వినోద్, హెల్త్ ఇన్‌సె ్పక్టర్ రాజ్‌కుమార్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అదాని సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేయాలి

## -కలెక్టరేట్‌లో ప్లకార్డులతో నిరసన, వినతి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

రామన్నపేటలో నెలకొల్పే ఆదాని సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే చిలుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో మంగళవారం యాదాద్రి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గాలి, నీరు కలుషితమై ప్రజల ప్రాణాలకు హాని కలిగించే ఫ్యాక్టరీలు నిర్మించడానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తామని, అవసరమైతే ప్రాణ త్యాగాలకైనా సిద్ధపడతామని హెచ్చరించారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఇట్టబోయిన గోపాల్, పెంట నరసింహ, నాకోటి నగేష్, నకిరేకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎకేబిఆర్ లిప్టు పనులను ఎమ్మెల్యే పరిశీలన

**-త్వరగతిన పనులు పూర్తిచేయాలని అధికారులకు అదేశాలు**
**-ఏడాది నాటికి రైతులకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం**
**-ఇరిగేషన్ అధికారులతో ప్రాజెక్టు పనుల పురోగతిపైన సమావేశం**
**-దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెలే నేనావత్ బాలునాయక్**

*పెద్దఅడిశర్లపల్లి,అక్టోబర్22,ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం పెద్దఅడిశర్లపల్లి మండలంలోని ఎకేబిఆర్ లిప్టు పనులను వచ్చే సీజన్ నాటికి రైతులకు సాగునీరు అందించాలని అధికారులు పనులపైన ప్రత్యేకమైన దృష్టి సారించాలని దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సంబందించిన ఇరిగేషన్ అధికారులను అదేశించారు,మంగళవారం నాడు ఎకేబిఆర్ లిప్టు పనులను పరిశీలించడంతో పాటు క్షేత్రస్దాయిలోనే పనుల పురోగతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు,ఈ లిప్టు ద్వారా ఎత్తు ప్రాంతాల్లో బాలాజీనగర్,రోళ్లకల్,చిల్కమర్రి సురేపల్లి గ్రామాల్లో ఉన్న 6600 ఎకరాల రైతులకు సాగునీరు అందుతుందని అన్నారు,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్లక్ష్యయనికి గురైన ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం త్వరగతిన పూర్తిచేసి దేవరకొండ నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాలలోని రైతులకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు, దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని ప్రాజెక్టు పనులను ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిల సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో త్వరగతిన పూర్తిచేస్తామని ఆయన అన్నారు,వచ్చే ఏడాది నాటికి మండలంలో ఉన్న అన్ని లిప్టు ప్రాజెక్టు పనులను పూర్తిచేసి రైతులకు సాగునీరు త్రాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు,పనుల విషయంలో అధికారులు,కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహించకుండ పనులను త్వరగతిన పూర్తి చేయాలని వారితో సమావేశం నిర్వహించారు,కాంట్రాక్టర్లు పనులకు సంబందించి నిధుల కొరత ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని ఆయన హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,దేవరకొండ మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమునమాదరెడ్డి,మండల పార్టీ అద్యక్షులు వీరబోయిన ఎల్లయ్య,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్‌రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్‌రెడ్డి,మాజీ ఎంపీపీ తేరా సత్యనారయణరెడ్డి,కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,భ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు బోడ్యినాయక్,ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్,పాల్వాయి రంగారెడ్డి, నారాయణనాయక్, చంద్రరెడ్డి,లాలునాయక్, అంజయ్య,రుక్మారెడ్డి, శంకర్‌నాయక్,ం`వినాయక్,యువజన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్‌నాయక్,ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు,





## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే బాలునాయక్

*కొండమల్లేపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:*

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మండల కేంద్రంలో చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో మంగళవారం రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ అన్నదాతలు పండించిన ప్రతి ధాన్యం గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని రైతులు ధాన్యం అమ్మడానికి దూర ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని సూచించారు. గతంలో కంటే ప్రస్తుతం మంచి గిట్టుబాటు ధరను కల్పిస్తామని తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రతి గింజను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఏ గ్రేడ్ ధర రూ.2320, బిగ్రేడ్ ధర రూ.2300 అన్నారు. మిల్లర్లు కూడా రైతులను గౌరవించి వారికి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గత పది సంవత్సరాలు లక్షల కోట్ల ప్రజా సంపద కొల్లగొట్టిందని రైతు రుణమాఫీ చేయడం చేతగాక కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. తెలంగాన రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న నాటకాలకు ప్రజలు నవ్వుకుంటున్నారని హితవు పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతులకు అన్ని రకాలుగా న్యాయం చేస్తామని తెలిపారు. వారితో పాటు ఈ కార్య క్రమంలో జిల్లా సహకార అధికారి సత్యనాయక్, డీఎస్‌వో వెంకటేశ్వర్లు, సుమానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, ఎంపీడీవో బాలరాజు రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జానకి రాములు, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ్మా, టీపీసీసీ నల్లగొండ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మార్కెట్ కమిటీ సెక్రటరీ కిరణ్, డీటీపీఎస్ హన్మంత్, శ్రీనివాస్ గౌడ్, సీఈవో పల్లా తిరుపతి రెడ్డి, ఆర్ఐ శ్యాంసుందర్ రెడ్డి, పార్ బాయిల్డ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సముద్రాల వెంకటేశ్వర్లు, వీరమళ్ల కిరణ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కొర్ర రాంసింగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, కోపరేటివ్ డైరెక్టర్ మారం అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, నీలం శ్రీనివాస్ యాదవ్, కోట్ల జగదీష్, పటేల్, మ ంగ్యానాయక్, వివిధ శాఖల మండల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





## హైకోర్టు అదేశాలతో.. జేత్యాతండాలో రోడ్డుకు అడ్డంగా ఉన్న గోడ కూల్చిన అదికారులు

*మిర్యాలగూడ, అక్టోబర్ 22 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం జేత్యాతండాలో రెండు కులాల మధ్య బేధాభిప్రాయాలు రావడంతో గత 40 ఏళ్లుగానడిచే రోడ్డుకు అడ్డంగా ఒక కులస్తులు గోడ కట్టారు. దీంతో గ్రామంలో కొంతకాలంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్లితే..జేత్యాతండాలో గిరిజనకాలనీ నుండి బిసి కాలనీకి పురాతనం నుండి రోడ్డు ఉంది. అదే రోడ్డునుగత సర్పంచ్ కాలంలో సిసి రోడ్డు వేసి అభివృద్ధి చేశారు. కాగా గిరిజనులు అ రోడ్డు నుండి బిసిలు నడవద్దని రోడ్డుకు అడ్డంగాగోడ కట్టారు. బిసి కాలనీకి వెళ్లేందుకు అ రోడ్డుకు ప్రత్యామ్నాయం లేదు. దీంతో బిసి ాలనీవాసులు జిల్లా అధికారుల దృష్టికితీసుకెళ్లారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. రెండు కులాల మధ్య అశాంతి నెలకొంది, దీంతో బిసిలు న్యాయం కోసం దిగారు.హైకోర్టులో పిటీషన్ వేయడంతో కోర్టు విచారణ జరిపి



గోడను కూల్చి వేయాలని జిల్లా కలెక్టర్‌నారాయణరెడ్డికి అదేశాలు జారి చేసింది.కలెక్టర్ మంగళవారం రోడ్డుకు అడ్డంగా నిర్మించిన గోడను తొలగించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌ను



అదేశించారు.సబ్ కలెక్టర్ అదేశాల మేరకు మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు, డిఎల్‌పిఓ రాఘవరావులు పోలీసుల బందోబస్తుతో మంగళవారం గోడ కూల్చేందుకు గ్రామానికి వెళ్లారు. కాగా గిరిజన మహిళలు అధికారులను అడ్డుకోని గోడ కూల్చి కుండా క్రిమిసంహారక మందు తాగిఅత్మహత్య చేసుకుంటామని బాటిళ్లు పట్టుకొని అధికారులకు తేల్చి చెప్పడంతో వారు వెనుదిరిగారు. ఈ విషయాన్ని కలెక్టర్‌కు ఫోన్‌లోవివరించగా హైకోర్టు అదేశాలు అమలు చేయాల్సిందేనని గట్టిగా చెప్పడంతో సాయంత్రం అధికారులు గ్రామానికి వెళ్లి ఈ విషయంలో కలెక్టర్‌సీరియర్‌గా ఉన్నారని సహకరించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని నచ్చుజెప్పడంతో ఎట్టకేటలకు గోడ కూల్చేందుకు గిరిజనులు సహకరించడంతో జెసిబి యంత్రంతో గోడను కూల్చివేశారు. దీంతో గత అరు నెలలుగా సంచలనంగా మారిన రోడ్డుకు అడ్డుగా ఉన్నగోడను ప్రశాంతంగా కూల్చివేయడంతో అధికారులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిబాబు,అర్ఐ సత్యనారాయణ, ఎంపిడిఓ శేషగిరిశర్మ, రూరల్ సిఐ వీరబాబు, ఎస్ఐ పిల్లి లోకేష్ తదిరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీ జిల్లా సభ్యత నమోదు సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ అధ్యక్షతన మంగళవారం స్థానిక ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా విచ్చేసిన తల్లోజ్ ఆచారి మాట్లాడుతూ.. జిల్లాలో మెంబర్షిప్ పూర్తి చేసి పార్టీ ఇచ్చిన లక్ష్యాన్ని 27లోగా పూర్తి చేసి బూత్ కమిటీలు, మండల కమిటీలు, రాష్ట్ర కమిటీలు వేయడానికి నాయకులు కార్యకర్తలు పూర్తి సమయం ఇచ్చి యుద్ధప్రాతిపదికన పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కర్త చాడ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతనశెట్టి రవీందర్, సాగర్, మల్లేశం, పడాల శ్రీనివాస్, జిల్లా సభ్యత ప్రముఖులు రాచకొండ కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు చందా మహేందర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అలోచన విధానం అనుకరణీయం

మిర్యాలగూడ, అక్టోబర్ 22 ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అలోచన విధానం అనుకరణీయమని ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘంమిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు మాడ్గులపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో జిల్లా ఎంపిటిసిల సంఘం మాజీ ప్రధానకార్యదర్శ బెజ్జం సాయి జన్మదిన వేడుకలను మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, సామాజికమాద్యమ రాష్ట్ర అధ్యక్షులు నాగటి జోసెఫ్ మోరియాలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి అయనను ఘనంగా పూలమాలలుశాలువాలతో సన్మానించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందించిన రాజ్యాంగ ఫలితాలతో రిజర్వేషన్లు ఎంపిటిసిగా ఎన్నికైన అయన ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ఎంపిటిసిల సమస్యలను పరిష్కరించే క్రమంలో వారిని సమన్వయ పరుస్తూసంఘం జిల్లా ప్రధానకార్యదర్శిగా ఎంతో కృషి చేశారన్నారు. కులమతాలతీతంగా పేదల సంక్షేమం కొరకు ప్రభుత్వ పథకాలు అందించి ప్రజల మన్ననలు పొందిన అయన ఎన్నో పదవులు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొప్పని నగేష్, కెవిపిఎస్ జిల్లానాయకులు కోడిరెక్క మల్లయ్య, కోడిరెక్క చిన్నప్ప, పగిడి శేఖర్, నాగలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మందులు ఇచ్చారంటూ.. షాపు యాజమానిపై అధికారులకు రైతు ఫిర్యాదు

మిర్యాలగూడ, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ ఫెస్టిసైడ్ దుకాణదారునిపై మంగళవారం దామరచర్ల మండలం దిలావూర్‌పురంరెవిన్యూ శివారులో సర్వే నెం: 506లో 3 ఎకరాలు భూమిని కౌలు చేస్తున్న ధనావత్ శ్రీహరి అనే రైతుమిర్యాలగూడ ఏఓ ధీరావత్ సైదానాయక్‌కు ఫిర్యాదు చేశారు. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం అక్టోబర్ 4న పొలానికి వైరస్ వచ్చిందని, షాపు యాజమాని శ్రీనివాస్‌ను సంప్రదించగా పురుగు మందు ఇచ్చాడని, దీని వాడకంతో సమస్య పెరిగింది. దుకాణదారుని సంప్రదించగా మరో మందు పిచికారి చేమని ఇచ్చాడన్నారు. దీంతో పొలం మొత్తం ఎండిపోయినట్లు వాపోయారు. నకిలీ పురుగుమందు ఇచ్చిన షాపు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలనిఫెస్టిసైడ్ షాపు ఎదుట రైతు ధర్నా చేశారు. అనంతరం రైతు శ్రీహరి మాట్లాడుతూ మూడెకరాల్లో సాగు చేసిన పొలం నష్టపోవడంతో సుమారు 3లక్షల పంట నష్టం జరిగిందని తెలిపారు. షాపు యాజమానిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలనివ్యవసాయాధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు

## కన్న కొడుకులపై ఫిర్యాదు చేసిన తల్లి

మిర్యాలగూడ, అక్టోబర్ 22 ప్రభాతవార్త



వృద్ధాప్యంలో అండగా నిలవాల్సిన కొడుకులు ఇంటి నుండి తరిమి వేశారంటూ తల్లి సొడోజు లక్ష్మమ్మ మంగళవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌కు ఫిర్యాదు చేసింది. దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన లక్ష్మమ్మకు నర్సింహాచారి, వినోద్‌చారి ఇద్దరు కొడుకులు ఉన్నారు. కాగా కొద్ది రోజులుగా కొడుకులిద్దరూ తల్లిని అదరించడం లేదని తనకు న్యాయం చేయాలంటూలక్ష్మమ్మ సబ్‌కలెక్టర్‌ను కోరింది. తన కొడుకులు తన అలన పాలన చూడకపోగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అవేదన వ్యక్తం చేసింది. తన కుమారులపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. దీంతో స్పందించిన సబ్ కలెక్టర్ అమెను తాత్కాలికంగామిర్యాలగూడ మండలం అవంతీపురం వృద్ధాశ్రమంలో ఉండామన్నారు. కొడుకులను పిలిచి మాట్లాడుతానని, న్యాయం చేస్తానని చెప్పారని అమె తెలిపారు.

## 3న బిసి చైతన్య సదస్సును విజయవంతం చేయాలి

మిర్యాలగూడ, అక్టోబర్ 22 ప్రభాతవార్త



నవంబర్ 3న మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన బిసి చైతన్య సదస్సును విజయవంతం చేయాలని మంగళవారం బిసి భవనంలో జెఎసి పిలుపునిచ్చారు. జనాభా ప్రాతిపదికన బిసిలకు విద్య ఉద్యోగాల్లో అవకాశంతో పాటు రాజ్యాధికారం సాధించాలని కోరుతూ ఏర్పాటు చేసి నసదస్సుకు బిసి రాష్ట్ర నాయకులు అర్.కృష్ణయ్య, ఎమ్మెల్సీ తీర్మాన్ మల్లన్న, నేతి విద్యాసాగర్, శ్రీనివాస్‌గౌడ్, రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవులు, మేకపోతులనరేందర్‌గౌడ్ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కోల సైదులుముదిరాజ్, తమ్మడబోయిన అర్జున్, మారం శ్రీనివాస్, కృష్ణయ్య, బాలు, బంటు సైదులు, పొదిల శ్రీనివాస్, తిరుమలగిరి అశోక్, చిలుకూరి శ్యామ్, సోములు, సత్యం పాల్గొన్నారు.

## అన్ని అనుమతులతోనే లీగల్‌గా కొనుగోలు చేశాం

**-ఎలాంటి డాక్యుమెంట్లు అడగకుండానే నోటీసులు ఇచ్చారు**

**-మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్**

మిర్యాలగూడ, అక్టోబర్ 22 ప్రభాతవార్త



అన్ని అనుమతులతోనే లీగల్‌గా ఉన్నటువంటి భూమిని అన్యాయంగా అక్రమించుకున్నామని, రూ. 20కోట్ల భూ కుంభకోణమనిచెప్పడం సమంజసం కాదని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ గ్రామకంఠం భూమి అని మున్సిపల్ అధికారులు కొనుగోలుచేసిన భూమిపై ఎలాంటి డాక్యుమెంట్లు అడగకుండా నోటీసులు ఇవ్వడం ఎంత వరకు సమంజసమన్నారు. 1965 నుండి అ భూమికి సంబంధించిన అరుగురు వారసుల దగ్గర నుండి 15వందల గజాల స్థలాన్ని కొనుగోలు చేశామన్నారు. గ్రామకంఠం భూమి అయితే కేవలం15వందల గజాలు మాత్రమే ఉంటుందా అని ప్రశ్నించారు. కావాలని దురుద్దేశంతో తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఎలాంటి వాస్తవికత లేదని, నిరాధారమైనటువంటి అరోపణలు చేయడం సరైంది కాదన్నారు. అయన వెంట కౌన్సిలర్ మల్గం రమేష్, నాయకులు మన్నెం లింగారెడ్డి, సైదిరెడ్డి, గోవింద్‌రెడ్డి, అమృతం సత్యంలున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఎఈ రవీందర్‌రెడ్డి**

మిర్యాలగూడ, అక్టోబర్ 22 ప్రభాతవార్త

ఈనెల 23న ఉదయం 8 గంటల నుండి 10: 30గంటల వరకు 220 కెవి సబ్‌స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యామిర్యాలగూడ సబ్ స్టేషన్, ఎఫ్‌సిఐ సబ్‌స్టేషన్, ఈదులగూడెం సబ్ స్టేషన్, ఇందిరమ్మకాలనీ సబ్‌స్టేషన్‌కు వచ్చే విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మిర్యాలగూడ టౌన్-2 ఎఈ ఎన్.రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బుధవారంవిద్యుత్‌ను తాత్కాలింగా నిలిపివేస్తున్నందున ప్రజలు గృహ వాణిజ్య వినియోగదారులు సంబంధిత అధికారులు, సిబ్బందికి సహకరించాలన్నారు.




## ప్రజా ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

**- సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వెంకటేశ్వరరావు**

నేరేడుచర్ల అక్టోబర్ 22 ప్రభాతవార్త



ప్రజా ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం అవుతాయని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు గోకినేపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం నేరేడుచర్ల పట్టణంలోని కామ్రేడ్ వాస పల్లయ్య అధ్యక్షతన కోదాడ, హుజూర్‌నగర్ డివిజన్ల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అనేక రకాల వాగ్దానాలు చేసినటువంటి పాలకవర్గ పార్టీలు ఎన్నికల అనంతరం చేసిన వాగ్దానాలను విస్మరించి ఒకరిపై మరొకరు నిందలు వేస్తూ బురదలు చల్లుతూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగం, అధిక ధరలు, దోపిడీలు రోజు రోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కరించడంలో పాలక వర్గాలు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా రక రకాల కుంటి సాకులతో హామీల అమలు వాయిదా వేస్తుందన్నారు. అనంతరం కోదాడ, హుజూర్‌నగర్ సంయుక్త డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీకి కార్యదర్శిగా వాసపల్లయ్య, సహాయ కార్యదర్శులుగా చెరుకు ఎల్లయ్య, సయ్యద్ హుస్సేన్‌లతోపాటు మరో 8 మందితో కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, ప్రగతి శీల మహిళ సంఘం (పివోడబ్ల్యు) జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య, టియుసిఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్‌హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, నాయకులు ఎల్లయ్య, గణేష్, భిక్షం, మహేష్, పావని, లక్ష్మి, సత్యక్క, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

**- సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ధనుంజయనాయుడు**

నేరేడుచర్ల అక్టోబర్ 22 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఖరీఫ్, రబీకి కలిపి మొత్తం రూ.15 వేలు రైతు భరోసాను ఒక్కసారే విడుదల చేయాలని సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ధనుంజయనాయుడు కోరారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం ప్రతి సోమవారం హుజూర్‌నగర్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించాలని కోరారు. ఇంకా 20 లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటిలో సిపిఐ పార్టీని కలుపుకోకపోవడం బాధాకరమని, సిపిఐ ఓటు కావాలే తప్ప మా పార్టీ అవసరం లేదా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల, పట్టణ కార్యదర్శులు యల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, నాయకుడు కొమర్రాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో జిల్లాను అగ్రగామిగా నిలపాలి

ప్రభాతవార్త, సూర్యాపేట :

ఈరోజు భారతీయ జనతాపార్టీ సూర్యాపేట జిల్లా సభ్యత్వం నమోదు రివ్యూ కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్‌లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జి మర్రి మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్‌లో 200 సభ్యత్వాలకు తగ్గకుండా చేయాలన్నారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ తర్వాత పోలింగ్ భూత్ కమిటీలు, మండల కమిటీలు వేయడం జరుగుతుందన్నారు. సభ్యత్వ నమోదులో సూర్యాపేట జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉండేలాగా కార్యకర్తలు పని చేయాలన్నారు. రేపటి నుండి ప్రతి మండలంలో సభ్యత్వ నమోదు పై రివ్యూ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని



వరుణ్‌రావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ జూటుకొండ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు సలిగంటి వీరేందర్, మల్లెపాక సాయిబాబా, అక్కిరాజు యశ్వంత్, అసెంబ్లీ కన్వీనర్లు కర్నాటి కిషన్, కనగాల నారాయణ, జిల్లా ఉపాధ్యాక్షులు చలమల నరసింహా, రాష్ట్ర నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

మోతె,22అక్టోబర్,ప్రభాతవార్త:

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయిస్తే రైతులకు మద్దతు ధర లభిస్తుందని ,దళారులను నమ్మి మోసపోవద్దని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని నామవరం,రాఘవపురం ఎక్స్ రోడ్ ,సిరికొండ ,ఉర్లుగొండ గ్రామాలలో సిరికొండ ,సర్వారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్‌లు కొండపల్లి వెంకట్‌రెడ్డి,ముప్పాని శ్రీధర్‌రెడ్డి,రాష్ట్ర కిసాన్‌సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి,సిఈవోలు అనంతరెడ్డి,ఉపేందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్యగౌడ్,సతీష్‌బాబు,ఆయా గ్రామశాఖ అధ్యక్షులు



నందిగామ కృష్ణారెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు, తుమ్మేటి అశోక్‌రెడ్డి, కొండూరి లక్ష్మీనర్సయ్య,పామర్తి శ్రీను, వెంకట్ రాములు, వడ్డెంపుల లక్ష్మీనారాయణ,మొక్క వెంకన్న,హలవత్ లచ్చు,సీతారాములు, కలగాని ఉపేందర్, మల్లయ్య,వీరయ్య,రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సొసైటీ గీత కార్మిక సంఘం అధ్యక్షునిగా మల్లయ్యగౌడ్

నూతనకల్,22అక్టోబర్,ప్రభాతవార్త:



నూతనకల్ గౌడ సొసైటీ గీత కార్మిక సంఘం నూతన అధ్యక్షునిగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బూడిద మలయ్యగౌడ్‌ను మంగళవారం ఏక్రగీవంగా ఎనుకున్నారు.మండల కేంద్రంలోని కంఠమహేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల్లో సొసైటీ సభ్యులు మల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యే విదంగా ప్రతి గీత కార్మికునికి న్యాయం జరిగేలా చూస్తామని మల్లయ్య పేర్కొన్నారు.తన ఎన్నికకు సహకరించిన సొసైటీ సంఘ సభ్యులకు, గౌడ సంక్షేమ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లయ్యను గౌడ సొసైటీ సభ్యులు బండపల్లి శ్రీనివాస్,రాములు,సాగర్, మహేష్, శ్రీకాంత్, సాయిలు, మొగుళ్ల వెంకన్న, మారగామి మహేష్,మారగాని మారయ్య,తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పన్నులు వసూలు చేయాలి

### ఎంపిడివో విజయకుమారి

త్రిపురారం,22అక్టోబర్,ప్రభాతవార్త:



ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంతోపాటు గతంలో బకాయిలు ఉన్న ఇంటి ఆస్తిపన్నుల నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని ఎంపిడివో కున్‌రెడ్డి విజయకుమారి అన్నారు.మంగళవారం స్థానికంగా మాట్లాడుతూ సంబందిత గ్రావ ంపంచాయతీల కార్యదర్శులు గ్రామ పంచాయతీలలో పన్నుల వస ూళ్లపై ప్రజల్లో అవగాహన కల్పించి లక్ష్యాలను పూర్తి చేసేలా చూ డాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రధ వహించడంతోపాటు పిచ్చి మొక్కల తొలగింపు, డ్రైనేజీలను శుభ్రం చేయడం,పల్లె ప్రకృతివనాల,డంపింగ్ యార్డ్స్ ,స్మశానవాటికల నిర్వహణ ఫాగింగ్,చెత్త సేకరణ తదితర వాటి నిర్వహణపై అలసత్వం వహించరాదన్నారు.పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ఆమె వెంట ఎంపివో నారాబత్తోజు సుధీర్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు కోడిరెక్క రాజేందర్, మోకరాల అరుణకుమారి,తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

నూతనకల్,22అక్టోబర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పిఎంహెచ్ఎన్(ప్రోగ్రాం ఆఫీసర్ మెటర్నల్ హెల్త్ న్యూట్రీషన్ )డాక్టర్ అనిత మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పిహెచ్‌సిలోని రికార్డులను పరిశీలించి చూశారు.అనంతరం మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో డెలివరీ శాతాన్ని పెంచాలని, ప్రజలకు అవసరమైన పరీక్షలను నిర్వహిస్తూ వారికి కావాల్సిన మందులను అంజేయాలన్నారు.వైద్య సిబ్బంది సమయపాలన తప్పక పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కీసర అశ్రిత, సిహెచ్ఓ చరణ్ నాయక్, ఎస్‌వో వీరయ్య, హెచ్ఈ శ్రీదేవి, హెచ్ఎస్ చిన్ని, ఎస్ఎన్ మౌనిక, ఆరోగ్యసిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన ,ఉచిత వైద్య శిభిరం

నూతనకల్,22అక్టోబర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎయిడ్స్ పై అవగాహన కార్య క్రమం నిర్వ హిం చడం తోపాటు ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వ హించనట్లు మండల వైద్యాధికారి కీసర అశ్రిత తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపూర్ణ సురక్ష కేంద్రం సూర్యాపేటవారి సహకారంతో ఎయిడ్స్ ,సుఖవ్యాధ ులపట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఎయిడ్స్ పై అవగహాన కలిగినట్లయితే వ్యాధికి గురికాకుండా ఉండవచ్చని తెలిపారు.ఎవరికైనా వ్యాధి సోకినట్లు అనుమానం ఉన్నట్లయితే ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవచ్చని ,పరీక్షలు నిర్వహించిన రోగుల వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని,వారి తగిన మందులను అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోఐసిటిసి కౌన్సిలర్ బోడ నర్సయ్య,సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ నరేష్,ఓఆర్‌డబ్ల్యూ ఎస్ నరేష్, అర్బన్ వైద్య సిబ్బంది ఉపేందర్,సిహెఓ చరన్ నాయక్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత, ఎల్టి ఉషారాణి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

## మంత్రి ,ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

మోతె,22అక్టోబర్,ప్రభాతవార్త:



ఎన్నో ఏళ్లుగా బిటికి నోచుకోని రహదారికి నిధులు మంజూరు చేయడంపట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని కరక్కాయల గూడెం నుండి అన్నారుగూడెం వెళ్లే పంచాయతీ రహదారి గుంతలుగా మారి అధ్వాన్నంగా తయారైందని,దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ విషయమై గ్రామస్తులు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి తీసుకెళ్లగా రూ.2కోట్ల ,30లక్షలతో బీటి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రి ,ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొండూరి సత్యం,మాజి ఉపసర్పంచ్‌లు కటికం శ్రీను,కటికం బాలకృష్ణ,నాయకులు కటికం రాములు, కటికం రమేష్,బొమ్మగాని పుల్లయ్య,రాచకొండ వెంకన్న, కోరుట్ల కృష్ణ,దుశర్ల బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిన్‌లో సీటు సాధించిన దంతాల అనూషకు ఘన సన్మానం

నూతనకల్,22అక్టోబర్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన దంతాల అనూష ఇటీవల విడుదలైన నీట్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి మెడిసిన్‌లో సీటు సంపాదించింది.మంగళవారం గ్రామానికి చెందిన పెద్దలు , యువకులు అనూషను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మాజి సర్పంచ్ ,ఆర్ఎంపి డాక్టర్ గుర్రం సత్యనారాయణ వైద్య పరికరాలైన స్కెతస్కోప్,బిపి ఆపరేటర్‌లను కాబోయే వైద్యురాలకి బహుకరించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మురారి మెడికల్‌హాల్ యజమాని పసుల రవి యాదవ్ అనూషకు 2వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మాట్లాడుతూ మెడిసిన్ చదువును మంచిగా పూర్తి చేసి వైద్య వృత్తిలో కూడా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి మన గ్రామానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లింగాల రామచంద్రయ్య, లింగాల వెంకన్న, పసుల వెంకన్న, కొలిచల్మ లింగయ్య, చిర్ర శ్రీనాథ్,అనంతుల నాగలింగం,అనంతల సోమయ్య, గౌడిచర్ల లింగయ్య,షేక్ అబ్బాస్,అనంతుల మహేష్,లింగాల మల్లేష్, ఇంజమూరి అప్పయ్య, అనూష తల్లిదండ్రులు దంతాల యల్లయ్య ,ఉప్పలమ్మ,కుటుంబ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

# పాల సేకరణ ధర తగ్గిస్తే మదర్ డైరీని ముట్టడిస్తాం

**-రాజాపేట పాల సొసైటీ చైర్మన్ సిందిల భాస్కర్ గౌడ్ హెచ్చరిక**

*రాజాపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త :*

రైతులను ఆదుకుంటామని చెప్పిన నూతన పాలక వర్గం పాల సేకరణ ధర తగ్గించారని వెంటనే అట్టి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే మదర్ డైరీని రైతులతో కలిసి ముట్టడిస్తామని రాజాపేట పాల సొసైటీ చైర్మన్ సంధిల భాస్కర్‌గౌడ్ హెచ్చరించారు. మంగళవారం తోటి చైర్మన్‌లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. మదర్ డైరీ పాలకవర్గానికి వినతిపత్రం అందజేశారు. నూతన పాలకవర్గం పాడి రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలని, కొత్త పాలకవర్గంపై గంపెడు ఆశలు పెట్టుకున్న రైతులకు పాల ధర తగ్గించి తీరని నష్టం చేయడం సరికాదన్నారు. ఇట్టి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో రైతులందరూ కలిసి మదర్ డైరీ ముట్టడి కార్యక్రమం చేపడతామన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న చైర్మన్‌లందరూ ఇందుకు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సందిల భాస్కర్‌గౌడ్, వెంకట నరసింహారెడ్డి, సతీష్‌రెడ్డి, భిక్షపతి, రమేష్, బాబు రెడ్డి, విఠ్ఠల్, నర్సింలు, కృష్ణ, యాదగిరి, రమేష్, రాములు, మధు, ధర్మారెడ్డి, రవి, మహేష్, సోమయ్య, మైసయ్య, ఈదయ్య పాల్గొన్నారు.



# ఫీజు బకాయిలను విడుదల చేయాలని కలెక్టరేట్ ముట్టడి

**-వేలాది మంది విద్యార్థులతో దద్దరిల్లిన కలెక్టర్ కార్యాలయం**

**-పోలీసులకు, విద్యార్థులకు తోపులాట**

**రణరంగంగా మారిన కలెక్టరేట్**

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈ బీసీ మైనారిటీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సినటువంటి 7,500 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని మంగళవారం బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య పిలుపుమేరకు బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో యాదాద్రి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా వేలాది మంది విద్యార్థులు ర్యాలీగా వెళుతున్న తరుణంలో పోలీసులకు, విద్యార్థులకు తోపులాటతో కలెక్టరేట్ రణరంగంగా మారడంతో ముఖ్య నాయకులతో చర్చించిన అనంతరం డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని, చదువుకునే ప్రతి విద్యార్థికి 20వేల స్కాలర్షిప్ ఇవ్వాలని, కాలేజీ ఫీజులను ప్రభుత్వమే పూర్తిగా భరించి జీవో నెంబర్ 29ను రద్దు చేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 590 వేలు ఉద్యోగాలను భర్తీ చేయాలని, ప్రభుత్వం మొండి వైఖరిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యను నిర్లక్ష్యం చేస్తే ధర్నాలు, రాస్తారోకోలు బందులు చేసి బస్సులు ధ్వంసం చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వట్టెం మధు, కరుణాకర్ రెడ్డి, ఎత్తరి చందు, భుక్య బాలాజీ నాయక్, నల్ల గుణవర్ధన్, విజ్ఞాన్, జస్వంత్, ఉపేందర్, మనసా, శంకర్, నవీన్, వాసు, శిరీష, రమాదేవి, ఉషాశ్రీ తదితరులు పాల్గొన్నారు



## ఐడి కార్డ్సు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

గ్రామపంచాయతీ కార్మికులకు ఐడికార్డ్స్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిఐటియు జిల్లా అధ్యక్షులు పైళ్ల గణపతి రెడ్డి, పాండులు అన్నారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరిలోని సుందరయ్య భవన్‌లో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని, కార్మికులకు వేతనాలు పెంచి ప్రమోషన్లు కల్పిస్తానని హామీలిచ్చి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న అమలు చేయకపోగా పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు చెల్లించకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నదని గ్రామపంచాయతీ కార్మికులను వయసు పేరుతో మల్టీపర్పస్ విధానంతో అనేకమంది కార్మికులకు తొలగించడానికి చూస్తున్నదని, వయసు అయిపోయిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని, వారి కుటుంబం నుండి ఒకరికి ఉద్యోగ సదుపాయం కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల ప్రమోషన్లు కల్పించాలని వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ఈశ్వర్, నాయకులు యాదగిరి, ఐలయ్య, రాము, సిలివేరి రమేష్, ఎల్లయ్య, ఎల్లమ్మ, పుష్ప, హేమలత, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.




# పది రూపాయల నాణేల చెలామణి పెంపొందేందుకు ర్యాలీ

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

రూపాయి రెండు రూపాయలు, ఐదు రూపాయల నాణేలను స్వీకరిస్తున్న ప్రజలు పది రూపాయల నాణాలను చెలమణి చేయడానికి ప్రజలు సముఖంగా ఉన్నారని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.10 నాణేలను మార్కెట్‌లోకి విడుదల చేసినప్పటి నుండి చెలామణి లేకపోవడంతో చిల్లర లోటు కూడా ఏర్పడింది. దీనికి పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ ఏర్పాటుకై బ్యాంక్ 27వ వార్షిక రోజున వినియోగదారులకు నమ్మకాన్ని కలిగించే విధంగా కిరాణా, పాన్, కూరగాయల మార్కెట్‌లో, తదితర వ్యాపార షాపుల్లో కలిసి వారి యొక్క సందేహాలను తీరుస్తూ బ్యాంకు నుండి కొంతమేర నాణేలను ఇచ్చి లావాదేవీగా మార్పిడి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్ల స్వామి, మక్తల నరసింహ గౌడ్, బిట్ల భాస్కర్, బ్యాంక్ సీఈవో సీత శ్రీనివాస్, సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్, బ్యాంకు మేనేజర్ ,రచ్చ శ్రీనివాస్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## యాద్రాద్రి భువనగిరి వార్త

## పాముకుంటలో పశువులకు గాలికుంటు టీకాలు

*రాజాపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని పాముకుంట గ్రామంలో మంగళవారం పశువులకు , నాలుగు నెలల దూడలకు మంగళవారం గాలికుంటు వ్యాధి ని వారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యా ధికారి డాక్టర్ యం.చంద్రారెడ్డి, జి.అశోక్, య స్.బాల కిషన్, శ్రీకాంత్, ఎడ్ల నరేష్ రెడ్డి పాల్గొన్నారు.



## ఆర్యవైశ్యులను అభినందించిన సత్యసాయి సేవా సమితి

*రాజాపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త*



రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు, రాజాపేట మండల ఆర్యవైశ్య యువజన విభాగం అధ్యక్షులు నంగునూరు రాజును శ్రీ సత్యసాయి సేవా సంస్థల నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. శ్రీ రామకృష్ణ మందిరంలో సత్యసాయి బాబా 99వ జన్మదినం పురస్కరించుకొని మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా సత్యసాయి యువజన విభాగం ఆధ్వర్యంలో 99 సంకీర్తనల భజనమాల నిర్వహించిన సందర్భంగా పూర్తి సేవా కార్యక్రమాలు చేసి కార్యక్రమం విజయవంతమైనందుకు రాజును సత్కరించారు. నారాయణ సేవలో బుడమ సత్యనారాయణ, ఇమ్మడి నర్సింలు, ఉప్పల మనీష్, పెద్ది సంతోష్, బెజిగం శ్రీనివాసులు, బుడమ నిశాంత్, నంగునూరు రాజులు పాల్గొని ఆర్యవైశ్యులకు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

## చంద్రమ్మ కుటుంబానికి సాయం

*రాజాపేట, అక్టోబర్ 21ప్రభాతవార్త :*



రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో ఇటీవల మరణించిన చింత్తిగారి చంద్రమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50 కిలోల బియ్యాన్ని మంగళవారం మంత్రాల సుమన్ అందజేశారు. ఈ సందర్భంగా చంద్రమ్మ మృతికి సంతాపం తెలిపి, కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామశాఖ అధ్యక్షులు మూల హరినాథ్, గడ్డమిది మహేష్, చిగుర్ల గణేష్, గౌర వినయ్, చింతిగారి నర్సింహులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

*గుండాల ప్రభాతవార్త:*

మండలంలోని అనంతారము, కిషన్ గూడ గ్రామాల్లో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సుద్దాల పశు వైద్యాధికారి, డాక్టర్ యాకూబ్, వీఏ ప్రవీణ్, గోపాలమిత్రలు గోవిందు, శ్రీను, కృష్ణ, నరేష్, శేఖర్, సోమశేఖర్, రైతులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల సాధనలో పి.ఆర్.టి.యు అగ్రభాగం

నేరేడుచర్ల అక్టోబర్ 22 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల సమస్యల సాధనలో పి.ఆర్.టి.యు అగ్రభాగాన నిలిచిందని పి.ఆర్.టి.యు నేరేడుచర్ల మండల అధ్యక్షుడు యడవెల్లి సత్యనారాయణరెడ్డి అన్నారు.ఆయన మంగళవారం నేరేడుచర్ల మండలం చిల్లేపల్లిలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాలలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ పి.ఆర్.టి.యు టిఎస్ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. గురుకుల సొసైటీలో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలైన టైమింగ్ మార్పు, కేర్ టేకర్‌ను నియమించడం, సిపిఎస్ రద్దు, హెల్త్ కార్డు తదితర సమస్యల పట్ల పి.ఆర్.టి.యు కృషి చేస్తుందని తెలిపారు. పి.ఆర్.టి.యు అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి విజయంలో మీ గురుకుల ఉపాధ్యాయులందరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్య క్రమంలో మాజీ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కట్టా శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమావత్ దీప్లానాయక్, నాయకులు ఎం.వెంకటరెడ్డి, గురుకుల ఉపాధ్యాయులు ఆదిలక్ష్మి, సంధ్య, సుజాత, మేరీ, రమ్య, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



## హుజూర్‌నగర్‌లో వీధి కుక్కల బెడద

**- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, స్థానికులు**

**- మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల బారి నుంచి కాపాడాలని కోరుతున్న స్థానికులు**

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 22 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలో అన్ని వీధుల్లో కుక్కల బెడద ప్రధాన సమస్యగా మారింది. పగలు, రేయి తేడా లేకుండా వీధి కుక్కలు రోడ్ల వెంట నడిచి వచ్చే వారిని ఇబ్బందుల పాలు చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు కుక్కలు వెంట పడి వేధిస్తుండటం వల్ల పాఠశాలలకు వెళ్లాలంటేనే భయపడుతున్న పరిస్థితులు ఉన్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలకు వచ్చే పోయే వేళల్లో వీధి కుక్కల సమస్యతో నిత్యం భయం భయంగా విద్యార్థులు ఆయా పాఠశాలలకు వెళ్లలేక పోతున్నారు. కుక్కల సమస్య తీవ్రతరంగా మారుతున్నా మున్సిపల్ అధికారులు కుక్కలను నియంత్రించే విషయంలో వైఫల్యం చెందారని వారు పేర్కొంటున్నారు. పట్టణంలో 5వ వార్డులో ఈ సమస్య చాలా తీవ్రంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వార్డు పరిధిలో 3, 4 పాఠశాలలు, 1 కళాశాల ఉండటంతో వీటిలో చదువుకునేందుకు వెళ్లే విద్యార్థులు నిత్యం కుక్కల బారినుంచి తప్పించుకొని తమ చదువులు కొనసా గించే పరిస్థితి ఉంది. దాదాపుగా 10 నుంచి 15 కుక్కలు సాయిబాబా థియేటర్ ప్రధాన వీధిలో నిత్యం సంచరిస్తూ పాదచారులను, ద్విచక్ర వాహనదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని అధికారులు ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపి కుక్కలను నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.

# జమిలి ఎన్నికల విధానం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 22 ప్రభాతవార్త



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒకే దేశం, ఒకే ఎన్నిక పేరుతో జమిలి ఎన్నికలు నిర్వహించాలనే విధానం ప్రజాస్వామ్యానికి, సమాఖ్య విధానానికి గొడ్డలి పెట్టు అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగారపు పాండు అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సిఫారసుల మేరకు ఏకకాలంలో పార్లమెంట్, అసెంబ్లీ, స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వ హించడం సరైన విధానం కాదని అన్నారు. జమిలి ఎన్నికలు నిర్వహిస్తే డబ్బు వృధా కాకుండా చూడవచ్చని పేర్కొంటున్న బిజెపి ప్రభుత్వం పెద్దలు ఆ పార్టీ నేతలు రెండుచోట్ల పోటీ చేసి తిరిగి ఎన్నికలు నిర్వహించే పరిస్థితి తెస్తున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సమాఖ్య విధానంలో అన్ని రాష్ట్రాల శాసన సభలు పూర్తికాలం (5 సంవత్సరాలు) ఉండకుండా రద్దయితే తిరిగి అక్కడ ఎన్నికలు నిర్వహించే పరిస్థితి పూర్తిగా మారుతుందని అన్నారు. జమిలి ఎన్నికలు నిర్వహిస్తే గతంలో ఎన్నికలు జరిగి ప్రభుత్వాలు ఏర్పడినా హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, ఛత్తీస్‌గఢ్, కర్నాటక, తెలంగాణ, మధ్యప్రదేశ్, మిజోరం, రాజస్థాన్‌లో పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రాల పరిస్థితి ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ సమావేశానికిసూకల లక్ష్మీనర్సింహ అధ్యక్షత వహించగా సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, పోసనబోయిన హుస్సేన్, వట్టెపు సైదులు, శీలంశ్రీను, షేక్ ఖాసిం, చందాల బిక్షం, మదూరి నర్సింహాచారి, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, సిద్దెల వెంకటయ్య, బెల్లంకొంటి వీరస్వామి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికలు రాజ్యాంగ, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

**- మల్లు నాగార్జునరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి**

నేరేడుచర్ల అక్టోబర్ 22 ప్రభాతవార్త

జమిలి ఎన్నికలు రాజ్యాంగ, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో జరిగిన నేరేడుచర్ల పట్టణ 8వ మహాసభకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జమిలి ఎన్నికలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎంపార్టీ పేద ప్రజల, రైతుల పక్షాన ఎన్నో ప్రజాపోరాటాలు, ఉద్యమాలు చేసిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల కోసమే పని చేస్తుందని, మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసిందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. పదేళ్ల పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుంది ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. సిపిఎం పార్టీ నిర్మాణం, ప్రజా పునాది, విస్తరణ, లోపాలపై చర్చించుకొని రానున్న మూడు సంవత్సరాల్లో భవిష్యత్ ఉద్యమ నిర్మాణ కర్తవ్యాలు తీసుకొని నూతన నాయకత్వంతో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం జరిగిన మహాసభకు కొండపల్లి వరలక్ష్మి, సట్టు శ్రీనులు అధ్యక్షత వహించారు. ఈ మహాసభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, నాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంత ప్రకాష్, ఎస్.కె.యాకూబ్, పల్లె వెంకటరెడ్డి, వట్టెపు సైదులు, దుగ్గి బ్రహ్మం, సిరికొండ శ్రీను,మర్రి నాగేశ్వరరావు, సట్టు వెంకన్న, పాతూరి శ్రీనివాసరావు, నీలా రామ్మూర్తి, దోరేపల్లి వెంకటేశ్వర్లు, కాసాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

## వైభవంగా శ్రీహనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు అక్టోబర్ 22 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా శ్రీహనుమా చాలీసా పారాయణములు, తమలపాకులతో అర్చనలు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, పారాయణములు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెటూర్లరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శుల జిల్లా అధ్యక్షులుగా పిడమర్తి ఇంద్రబాబు

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 22 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన పిడమర్తి ఇంద్రబాబు టిఎన్‌జిఓ అనుబంధ తెలంగాణ పంచాయితీ సెక్రటరీ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన పంచాయితీ కార్యదర్శుల సమావేశంలో నాయకులు ఆయనను జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇంద్రబాబు హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని గరిడేపల్లి మండలం గానుగబండ పంచాయతీ సెక్రటరీగా పని చేస్తున్నారు. ఆయన ఎంపిక పట్ల పంచాయితీ కార్య దర్శులు, నియోజకవర్గ ఎమ్మార్పిఎస్ నాయకులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## సదర్ ఉత్సవం పోస్టర్ ఆవిష్కరణ

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 22 ప్రభాతవార్త



కోదాడ పట్టణంలో నవంబర్ 3న యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సదర్ ఉత్సవంకు యాదవ సోదరులు పెద్ద ఎత్తున తరలి రావాలని పలువురు నాయకులు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ టౌన్‌హాల్‌లో కార్యక్రమ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు జక్కుల మల్లయ్య, జక్కుల వీరయ్య, జక్కుల నరేందర్, ఎల్లావుల రాము, మోదాల సైదులు, గొట్టె నాగరాజు, జక్కుల శంభయ్య, కోడి ఉపేందర్, శ్రీకాంత్, జక్కుల జయరాం, జక్కుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి



మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూర్ మండల కేంద్రంలో మంగళవారం ఉదయం తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా డిగ్రీ, పీజీ విద్యార్థులకు కవితల పోటీల కరపత్రాన్ని మోత్కూరు జెడ్పిహెచ్ఎస్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ మాట్లాడుతూ.. తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించే కవితల పోటీలలో ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలో చదివే విద్యార్థులు కవితల పోటీలలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ ప్రజాభారతి సాహితీ సంస్థ అధ్యక్షులు డి.అరవింద రాయుడు, శ్రీ సంతోష్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సిహెచ్.సత్యం గౌడ్, అధ్యాపక బృందం రాజు, యాక స్వామి, ప్రజా భారతి సాహితి సంస్థ గౌరవ సలహాదారులు మర్రి జయశ్రీ, తెలంగాణ సాహితి జిల్లా కోశాధికారి టి.ఉప్పలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు గోపికృష్ణ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలి



మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మోత్కూర్ఓల ఈ ప్రభుత్వ డిగ్రీ, కళాశాల, బస్ డిపో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం తహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, స్థానిక నాయకులు మునిగాల నాగప్ప, దబ్బేటి సురేష్ గౌడ్, మర్రి రాములు, మహబూబ్ అలీ, మర్రి కొమురయ్య, సోమయ్య, వెంకన్న, మల్లేశం, నగేష్, శ్రీకాంత్, ప్రశాంత్, నర్సయ్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని రద్దు చేయవద్దు

**-సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు**



మోత్కూర్ ప్రభాతవార్త:

సొంత భవనం కలిగి, ప్రజల సౌకర్యార్థం, మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని పునరవ్యవస్తీకరణ పేరుతో రద్దు చెయ్యాలనే ప్రభుత్వ ఆలోచన విరమించుకోవాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూర్ సీపీఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రజల సౌకర్యార్థం యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పసునూరి చంద్రారెడ్డి, దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, కురిమేటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఉపాధ్యాయుడికి సన్మానం

మోత్కూర్ ప్రభాతవార్త:



అడ్డగూడూరు మండలం మనయికుంట గ్రామానికి చెందిన కడారి సైదులు గ్రామ రెవెన్యూ సహాయకులుగా విధులు నిర్వహిస్తూ ప్రమోషన్‌పైన జూనియర్ అసిస్టెంట్‌గా మోటకొండూర్ మండలంలో విధులు నిర్వహిస్తూ ఎస్‌జీటీ 29 ర్యాంక్‌లో ఉపాధ్యాయునిగా మోత్కూర్ మండలం ముషిపట్ల గ్రామంలో విధులు నిర్వహిస్తున్న కడారి సైదులుకి చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ వీఆర్ఏల సంఘం రాష్ట్ర కన్వీనర్ దాసరి వీరన్న, ప్రధాన కార్యదర్శి చిత్తలూరి స్వామి, ఈదుల బాలస్వామి, బుంగ చరణ్ రాజ్, మాదాసు నర్సింహా, కొండ్రా నర్సింహా, మహేష్ పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

మఠంపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచా ర్యులు, బదరీ నారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విధేయతకు పదవి ఇచ్చి గౌరవించిన మంత్రి ఉత్తమ్

**- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావుకు అభినందన**

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 22 ప్రభాతవార్త

కోదాడ పట్టణానికి చెందిన మాజీ ఎంపిపి, కాంగ్రెస్ సీనియర్ పట్టణ పార్టీ అధ్యక్షులు వంగవీటి రామారావుకు ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా మ ంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియమించడం ఎంతో అభినందనీయమని హుజూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావు అన్నారు. మంగళవారం సూర్యాపేటలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన వంగవీటి రామారావును నాయకులు శాలువా, బొకే తో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని పేర్కొన్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి వంగవీటి రామారావు వంటి నిబద్ధత కలిగిన నాయకునికి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా నామినేటెడ్ పదవి ఇవ్వడంతో కష్టపడిన నాయకులకు, పార్టీ కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందనే విషయం మరోసారి రుజువు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, నాయకులు రెడపంగు రాము, దగ్గుపాటి బాబూరావు, హుజూర్‌నగర్ సోషల్ మీడియా ఇంఛార్జ్ కోడి ఉపేందర్ యాదవ్ పాల్గొన్నారు.






# డ్రగ్స్ మత్తుపై విద్యార్థులకు అవగాహన

తిరుమలగిరి 22 ప్రభాతవార్త



పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా మంగళవారం నాడు తిరుమలగిరి పట్టణ కేంద్రంలోని ప్రగతి ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ సమాజంలో డ్రగ్స్ నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎర్ర నాగయ్య, డైరెక్టర్ రావుల నర్సయ్య, మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ స్థలం ప్రహరీగోడ ధ్వంసం చేసి గేటు, పైపులు చోరీ

రాజాపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త :



రాజాపేట గ్రామపంచాయతీకి చెందిన స్థలం ప్రహరీగోడను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి గేటు, పైపులను చోరీ చేసినట్లు సంబంధిత వెంచర్ యజమానులు మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రాజాపేట రెవెన్యూ పరిధిలోని ఓ వెంచర్ యాజమాన్యం నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీకి ఇవ్వవలసిన 10 శాతం స్థలాన్ని సుమారు 600 గజాలు అప్పగించారు. అట్టి స్థలంలో నిర్మించిన ప్రహరీ గోడ ధ్వంసమై గేటు, ఇనుప పైపులు చోరీకి గురైనట్లు గమనించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# 27న మహా రుద్రాభిషేకానికి రండి

**- జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్‌కు ఆహ్వానం పలికిన కమిటీ నాయకులు**

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 22 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ పాఠశాల ఆవరణలో ఈనెల 27న లోక కళ్యాణార్ధం నిర్వహిస్తున్న మహా రు ద్రాభిషేకం కార్యక్రమానికి రావాలని నిర్వహణ కమిటి సభ్యులు మంగళవారం సూర్యాపేటలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్‌ను కలిసి రుద్రాభిషేకం ఉత్సవ పత్రిక ఇచ్చి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటి సభ్యులు మాట్లాడుతూ వేలాది మంది భక్తులు ఈ రుద్రాభిషేకంలో పాల్గొంటారని అందుకు సంబంధించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక రక్షణ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటి సభ్యులు గజ్జి ప్రభాకర్, పొలిశెట్టి నర్సింహారావు, ఓరుగంటి నాగేశ్వరరావు,ఎడ్ల విజయ్, కన్నెగుండ్ల అశోక్, గుండా శ్రీనివాస్, బోనాల నారాయణరావు, కీతా మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలపై లైంగిక దాడులు చేస్తే ఉరి తీయాలు

**-సంఘటనకు సహకరించిన ప్రతి ఒక్కరిని శిక్షించాలి**
**-భారతీయ జనతా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర**

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*

ఎన్ని చట్టాలు తెచ్చినా, ఎన్ని శిక్షలు విధించిన రాష్ట్రంలో రోజురోజుకి ఎక్కడో ఒకచోట తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు, ఆడపిల్లలకు రక్షణ కరువైందని, భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కూతవేటు దూరంలో మహిళలపై అఘాయిత్యాలు జరగడం ఏంటని, ఇంకా ఎన్నాళ్లు మహిళలపై లైంగిక వేధింపులు.. అని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర మండిపడ్డారు. మంగళవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో మహిళల, విద్యార్థులతో కలిసి నిరసన, రాస్తారోకో నిర్వహించారు. పట్టణంలో ఈనెల 14వ తారీకు బాలసదనలో పది సంవత్సరాల అభం శుభం తెలియని పసిపాపపై లైంగిక వేధింపులకు పాల్పడిన వెంకటరెడ్డిని కఠినంగా శిక్షించాలని, అదేవిధంగా కార్యక్రమం



పేరుతో సమయం దాటిపోయిన తర్వాత కూడా సాయంత్రం 7:30 తరువాత బాల సదన్‌లోకి అనుమతి ఇచ్చిన అధికారులను వెంటనే శిక్షించాలని, డిసిపిఓ సైదులు యొక్క సర్వీస్ రిమూవల్ చేయాలని భారతీయ జనతా మహిళా మోర్చా మధురి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రక్షణ కరువైందని, 14వ తారీకు సంఘటన జరిగితే 20వ తారీకు వరకు ఎందుకు కేసు ఫైల్ చేయలేదని ఆమె ప్రశ్నించారు.

# మండలంలోని చెరువులన్నీ నింపడమే లక్ష్యం

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్**

*గుండాల (ప్రభాతవార్త):*

ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు గుండాల మండలంఒలని ప్రతి చెరువు, కుంటలను నింపి వ్యవసాయ రంగానికి సాగునీరు అందించడమే లక్ష్యంగడా ముందుకుపోవడం జరుగుతుందని ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరిగౌడ్ అన్నారు. మంగళవారం ఆయన సింగరాఉపల్లి నుంచి మరిపడిగ వరకు సుమారు రెండు కిలోమీటర్లు జెసిబి సహాయంతో కాలువనూ తీయించి నీళ్లను మళ్ళించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. నిండు వర్షాకాలంలో నీళ్ల లేక ఎడారిగా మారుతున్న పంట పొలాలకు సాగునీరు అందించాలనే మహోన్నత లక్ష్యంతో ముందుకుపోతున్న ఆలేరు ఎమ్మెల్యే ఆశయాలకు అనుగుణంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరసరపు యాదగిరి గౌడ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగారం ఉప్పలయ్య, గుడెపు కుమార్, తాళ్లపల్లి



లక్ష్మీనారాయణ, గోల్కొండ కిష్టయ్య, ఉడుత శ్రీనివాస్, అనంతుల సోమన్న, బూడిద ఉప్పలయ్య, దార సైదులు, జోగు రమేష్, చిందం ప్రకాష్, దేవనబోయిన ఐలయ్య, నాగరాజు, సోమనారాయణ, సింగారం రాజశేఖర్, రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పోచంపల్లి మున్సిపల్ కేంద్రానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

**-సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్**

*భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):*

ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన పర్యాటక కేంద్రంగా ప్రఖ్యాతిగాంచిన పోచంపల్లి మున్సిపల్ పట్టణానికి ప్రత్యేకమైన బడ్జెట్‌ను కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. మంగళవారం పోచంపల్లి రెండవ పట్టణ మహాసభ గూడూరు రామ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచం దేశాలలోనే అత్యంత పేరు ప్రఖ్యాతిగాంచిన పర్యాటక కేంద్రంగా పోచంపల్లి గుర్తింపు వచ్చిందని, కానీ అభివృద్ధికి మాత్రం ఆమడ దూరంలో ఉందని, పోచంపల్లి మున్సిపల్ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించి అభివృద్ధి చేయాలని అన్నారు. సీపీఎం పార్టీ రెండవ పట్టణ మహాసభల సందర్భంగా నూతన కార్యదర్శిగా దుబ్బాక జగన్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ




కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహా, సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు కూడా బాల నరసింహా, బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, గుణముని కృష్ణ, వేదికములమ్మ, అనిల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడదలో బెంబేలెత్తుతున్న ప్రజలు

**-గాదగాని మాణిక్యం**

*మోటకొండూర్ (ప్రభాతవార్త):*

కోతుల బుడదలో బెంబేలెత్తుతున్న ప్రజలు కోతులను నివారించాలని సీపీఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం అన్నారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ.. మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో కోతుల బేడద ఎక్కువైందని, అందులో భాగంగా మంగళవారం మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో మహిళలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. కోతుల దాడితో ప్రజలు భయాందోళన చెందుతున్నారని అన్నారు. ఉదయం ఎనిమిది గంటలు దాటితే కోతులు గుంపులు గుంపులుగా ప్రజలపై దాడులు చేసి కరవడం గీరడం వీధుల గుండా కనీసం ప్రజలను ఇంట్లో నుండి బయటకు వెళ్లకుండా దాడులు చేస్తున్నాయి. ఇండ్లల్లోకి చొరబడి ఇంట్లో ఉన్న సామాన్లు చిందరవందర చేస్తున్నాయి. గతంలో కూడా సుమారు 20 మందిపై దాడి చేశాయని, కోతులు గ్రామాలలో ఉండకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోని ప్రజలను కాపాడాలని కోరారు

## ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటర్ నమోదు

*మోటకొండూర్ (ప్రభాతవార్త):*

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ఫారాలను మంగళవారం పిఆర్‌టిఎస్ జిల్లా అధ్యక్షులు కె.అమరేందర్ రెడ్డి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంఒల ప్రధాన కార్యదర్శి జి.మధుసూదన్, జిల్లా గౌరవాధ్యక్షుడు వీరారెడ్డి, మండల అధ్యక్షుడు కె.ఉమా శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీపతి నరేందర్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు కొడపర్తి సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోకేష్, జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల రమేష్, జిల్లా కార్యదర్శి భవాని, మండల అసోసియేట్ అధ్యక్షుడు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## అంగడి ఆంజనేయులు చేయూత

*ఆలేరు (ప్రభాతవార్త):*



ఆలేరు మున్సిపల్ పరిధి 6వ వార్డు బహదూర్ పేటకు చెందిన సుధాగాని ఎల్లేందర్ ఇటీవల ప్రమాదశవాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో కాలు విరగడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న 6వ వార్డు కాంటెస్ట్ కౌన్సిలర్ కాంగ్రెస్ యువజన నాయకుడు అంగడి ఆంజనేయులు వారిని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, వట్టిపల్లి సిద్దిరాజు, కూళ్ల నర్సింహులు, వట్టిపల్లి రాములు, వట్టిపల్లి లక్ష్మణ్, కూళ్ల జహంగడీర్, కమ్మంపల్లి శ్రీరాములు, మోతె అబ్బులు, పల్లె మహేష్, వార్డు ఉపాధ్యక్షులు కమ్మంపల్లి శశకుమార్, యూత్ అధ్యక్షులు పర్శ నరేష్, గజరాజు ప్రకాష్, సంగి రంజిత్, పుప్పాల రాజేష్, పాండు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా ఐడియా శ్రీనివాస్

*ఆలేరు (ప్రభాతవార్త):*



ఆలేరు మున్సిపల్ పట్టణ కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా సముద్రాల ఐడియా శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మలగరి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఐడియా శ్రీనివాస్ మాట్లాడుతూ.. నా నియామకానికి సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి బెజగం సంతోష్, ఐడియా శ్రీనివాస్, అనంతరం చరవాణి ద్వారా వాట్సాప్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఈఓ సత్యనారాయణ

*భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):*



మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ తనిఖీ చేయడం జరిగింది. తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల యొక్క పాఠ్యపుస్తకాలను, మధ్యాహ్న భోజన మెనూ ప్రకారం విద్యార్థులకు పోషఖ ఆహారం అందించాలని ఆదేశం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పుష్పలత, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, కళావతి, విజయలక్ష్మి, సంధ్య, శ్రీనివాస్, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కుక్క సుశీల తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

*భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):*

ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ఇటీవల ఆత్మహత్య చేసుకున్న చెక్క యాదయ్య కుటుంబానికి నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంఒల నేతాజీ యువజన సంఘం సభ్యులు శెట్టి శ్రీనివాస్ ముదిరాజ్, వంగూరి రాజు, కుడికాల రామ్ నర్సింహా, గునిగంటి వెంకటేష్ గౌడ్, వంగూరి పాండు, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, మస్నం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా నివారించాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయి రోడ్డు భద్రత సమావేశం నిర్వహించారు. జాతీయ రాష్ట్ర రహదారులు, అలాగే ఇతర రహదారులపై ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను పోలీసు, ఇంజనీరింగ్ అధికారుల సంయుక్త బృందాలు తనిఖీ చేసి సమర్పించిన నివేదిక ఆధారంగా ప్రత్యేకించి పోలీసు అధికారుల సూచనలకు మేరకు సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. వర్షాల వల్ల గుంతలు పడిన అన్ని రహదారులను వెంటనే మరమ్మత్తులు చేయించాలని అలాగే రహదారుల మలుపుల వద్ద ముళ్ల పొదలు, చెట్ల కొమ్మల వల్ల ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న వాటిని గుర్తించి తొలగించాలని కలెక్టర్ సూచించారు. అలాగే జాతీయ రహదారులపై అనధికారిక రోడ్డు క్రాసింగ్‌లను మూసివేయాలని రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే గ్రామాలలో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు షెడ్యూల్ తయారు చేయాలని పోలీస్ కళాజాత, డిఆర్‌ఓ కళాజాత ద్వారా ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కళాజాతతో పాటు మెడికల్ బృందం, పోలీస్, రెవెన్యూ ఇతర బృందాలతో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులతో పాటు ఇతర రహదారులపై జరిగే రోడ్డు ప్రమాదాలపై సైతం రహదారుల అసిస్టెంట్ ఇంజనీర్లు, సబ్ ఇన్స్‌ఫెక్టర్లు కలిసి పనిచేయాలన్నారు. 15 రోజుల్లో వర్షాల కారణంగా దెబ్బతిన్న ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రోడ్ల గుంతలు పూడ్చడం, ముళ్ల పొదలు, చెట్ల కొమ్మలు తొలగించడం పూర్తి చేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులతో అన్ని రహదారులపై తనిఖీ నిర్వహించి ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించడం జరిగిందని అంతేగాక గుర్తించిన ప్రదేశాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, సబ్ ఇన్స్‌ఫెక్టర్ల సహకారంతో స్పీడ్ బ్రేకర్లు, లైట్లు, స్టాపర్స్, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయడం జరిగిందని వీటన్నిటిని ఏర్పాటు చేసిన తర్వాత ప్రమాదాల సంఖ్య తగ్గిందని తెలిపారు. తనతో పాటు అడిషనల్ ఎస్పీ, డిఎస్పీలు ప్రమాదాలు ఎక్కువగా సంభవించేందుకు అవకాశమున్న మండలాలను దత్తత తీసుకోని పనిచేస్తున్నామని ఇక్కడ మంచి ఫలితాలు వచ్చినందున మరో ఐదు మండలాలను ఎంపిక చేసుకోని పనిచేయడం జరుగుతుందని రానున్న రెండెళ్లలో జిల్లా మొత్తం కవర్ చేయడం ద్వారా బ్లాక్ స్పాట్స్‌లో ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇతర శాఖల ఇంజనీరింగ్ అధికారులు రోడ్లపై ముళ్ల పొదలు, చెట్ల కొమ్మల వల్ల ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నవి గుర్తించి వాటిని తొలగించాలని అలాగే అవసరమైన చోట వెలుతురు ఉండేలా స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణమే చికిత్స అందించి ప్రాణాలు కాపాడేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా అవగాహన, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఆర్ అండ్ బి ఎస్ఈ సత్యనారాయణరెడ్డి, ఆర్టీవో లావణ్య, పోలీసు అధికారులు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల సంస్థ ఇంజనీరింగ్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కాగా పోలీస్ రహదారుల ఇంజనీరింగ్ అధికారులు సంయుక్త తనిఖీల సందర్భంగా గుర్తించిన బ్లాక్ స్పాట్స్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది.

# చౌటుప్పల్‌లో భారీ వర్షాం..

## వరదల్లో కొట్టుకపోయిన ధాన్యం రాసులు..

## భారీగా నష్టపోయామంటున్న రైతాంగం..

*చౌటుప్పల్, అక్టోబర్ 22 పభాతవార్త*

అకాల వర్షంతో చౌటుప్పల్ మార్కెట్ యార్డులోని ధాన్యం తడిసి ముద్ద అయింది. మంగళవారం సాయంత్రం ఒక్క సారిగా కురిసిన భారీ వర్షం రైతన్నను తీవ్రంగా కుంగదీసింది. ఆరుగాళం కష్టపడి పండించిన పంటలు మార్కెట్ యార్డుకు విక్రయించేందుకు తీసుకువచ్చారు. కాంటాలు ఇంకా ప్రారంభం కాకపోవడంతో ధాన్యంను ఆరబోసి కప్పి పెట్టుకున్న పలువురు రైతులకు చెందిన ధాన్యం రాసులు పూర్తిగా నీట మునిగా కొట్టుకపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను మార్కెట్‌కు తరలిస్తే విక్రయించేందుకు కాంటాలను ప్రారంభించకపోవడంతో తమకు తీవ్ర నష్టం జరిగిందని పలువురు రైతులు వాపోయారు. మండలంలో మొత్తం 19 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో ఐకెపి ఆధ్వర్యంలో చిన్నకొండూరు, అల్లాపురం, యనగంటితండా, మల్కాపురం మొత్తం నాలుగు కేంద్రాలు, పిఏసిఎస్ ఆధ్వర్యంలో చౌటుప్పల్, పెద్దకొండూరు, మసీదుగూడెం, నక్కలగూడెం, మందోళ్లగూడెం, ఎస్.లింగోటం, నేలపట్ల, జైకేసారం, పంతంగి,



అంకిరెడ్డిగూడెం, గుండ్లబావి, కొయ్యలగూడెం, డి.నాగారం, తాళ్లసింగారం మొత్తం 14 కేంద్రాలు, ఎఫ్‌సిఐ ఆధ్వర్యంలో జైకేసారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్క కొయ్యలగూడెం కేంద్రానికి తప్పా మిగతా అన్ని కేంద్రాలకు ధాన్యం వచ్చాయి. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కాంటాలను ప్రారంభించి తడిసిన ధాన్యంను సైతం వెంటనే కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతాంగం డిమాండ్ చేస్తుంది.

# పల్లెల్లో బెల్టుషాపుల దందా జోరు

**...ఎమ్మార్పి ధరకంటే అదనంగా బాదుడు**

**...అధిక ధరలతో మద్యం ప్రియుల జేబుల ఖాళీ**

**...చిన్న వయసులోనే మద్యం సేవిస్తూ నిరుపేద కుటంబాలకు భారం**

**...వివిద వాహనాల్లో గ్రామాలకు మద్యం సరఫరా**

**..నియోజకవర్గంలో విచ్చలవిడిగా బెల్టు షాపులు**

**..కిరాణం షాపు ముసుగులో మద్యం సీసాల అమ్మకం**

**...జాడలేని సంబందిత అధికారుల తనిఖీలు**

*దేవరకొండ,22అక్టోబర్,ప్రభాతవార్త:*

పల్లెల్లో బెల్టు షాపుల దందా జోరుగా కొనసాగుతోంది.మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి.గ్రామాలు ,తండాల్లో పుట్టగొడుగుల్లా బెల్టు దుకాణాలు పుట్టుకొస్తున్నాయి.నియోజకవర్గ వ్యాప్తంగా వివిద గ్రామాల్లో బెల్టు షాపుల దందా జోరుగా కొనసాగుతోంది.కొన్ని సందర్భాల్లో వైన్‌షాపులు బంద్ ఉండటంతోపాటు వివిద పండుగల సందర్భంగా కూడా గ్రామాల్లో అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుని అధిక ధరలకు మద్యం విక్రయించి నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తున్నారు. గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్టు షాపులు ఉదయం మొదలుకొని అర్థరాత్రి వరకు సమయం ఎంతైనా సరే మద్యం దొరకును అనే తరహాలో అందుబాటులో ఉంటుంది.నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాల్లో బెల్టు షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నట్లు సమాచారం. పగలు రాత్రి అనే తేడా లేకుండా బెల్టు షాపుల యజమానులు స్థానికంగా ఉన్న వైన్స్ దుకాణాల నుండి కొనుగోలు చేసిన మద్యాన్ని అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. బెల్టు షాపుల్లో మద్యం అమ్మకాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నాయి.పలువురు ఇంటిలోనే మద్యం బాటిల్స్ దాచి అవసరమైనవారికి ఒక్కొక్కటిగా తీసుకువచ్చి ఇస్తున్నారు.న పలు గ్రామాల్లో కిరాణ దుకాణాల్లో ప్రజలకు అవసరమైన నిత్యావసర సరకులు అమ్ముతూ కిరాణ షాపు ముసుగులో మద్యం సీసాలు అమ్ముతున్నారు. గ్రామాల్లో రాత్రి పగలు తేడా లేకుండా మద్యం లభించడంతో వినియోగదారులు జేబులు ఖాళీ చేసుకుని అనారోగ్యం బారిన పడుతున్నారు. ముఖ్యంగా యువత మద్యానికి బానిసై చెడు అలవాట్లకు పాల్పడుతున్నారు.అతి చిన్న వయసులోనే మద్యం సేవిసూనత నిరుపేద కుటుంబాలకు భారం అవుతున్నారు. రోజు రోజుకు గ్రామాల్లో బెల్టు షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నా సంబందిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం....

**-ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**-దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెలే నేనావత్ బాలునాయక్**

*పెద్దఅడిశర్లపల్లి,అక్టోబర్22,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాము.మండలంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెలే నేనావత్ బాలునాయక్ అన్నారు.మంగళవారం నాడు మండలంలోని అంగడిపేట ఎక్స్-రోడ్డు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఏసీఎస్ చైర్మన్ తేరా మణిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెలే నేనావత్ బాలునాయక్ చేతుల మీదగా ప్రారంభించారు,ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం నిరంతర కృషి, రైతు బాంధవుడు మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



రైతులను రాజుగా చేయాలని అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాడని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అతి త్వరలోనే మిగిలిన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని రైతులు ఎవరు అధైర్యపడవద్దని,బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలను నమ్మవద్దని గత పది సంవత్సరాలు రాష్ట్రన్ని అప్పుల కుప్పగా మార్చింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ధ్యేయంగా పనిచేసు_ందని అనా న్నరు,తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు,భారతదేశానికి అన న్నం పెట్టే దాన్యగారంగా తెలంగాణ రాష్టం మారుతుందని అన్నారు, రైతులు పొలాల వద్దనే ధాన్యాన్ని ఆర పెట్టుకొని తేమ శాతం 17 వచ్చే విధంగా చేసుకొని ధాన్యాన్ని ఐకెపి కేంద్రాలకు తీసుకరావాలని అన్నారు,నాణ్యతతో కూడిన ధాన్యం తీసుకొచ్చి నిర్వాహకులకు సహకరించాలని అన్నారు,వరి మొదటి రకం ధాన్యం 2320 రూపాయలు మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు.రైతులు మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.రైతులెవ్వరు దళారులను నమ్మిమోస పోవద్దు అని అన్నారు,ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,దేవరకొండ మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమునమాదరెడ్డి,మండల పార్టీ అద్యక్షులు వీరబోయిన ఎల్లయ్య,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్‌రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్‌రెడ్డి,మాజీ ఎంపీపీ తేరా సత్యానారయణరెడ్డి,కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు బోడ్యానాయక్,ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్,పాల్వాయి రంగారెడ్డి ,నారాయణనాయక్,చంద్రరెడ్డి,లాలునాయక్,అంజయ్య,రుక్మారెడ్డి,శంకర్‌నాయక్,రవినాయక్,యువజన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్‌నాయక్,సీఈఓ వెంకటేశ్వర్‌రెడ్డి,డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు,

# రంగారెడ్డిగూడెంను సందర్శించిన ఆల్ ఇండియా సివిల్స్ శిక్షణ అధికారులు

*పెద్దఅడిశర్లపల్లి,అక్టోబర్22,ప్రభాతవార్త:*

ఆల్ ఇండియా సివిల్స్ ఎంపికైన శిక్షణ పొందుతున్న ఐదుగురు అధికారుల బృందం తమ శిక్షణలో భాగంగా మండలంలోని మేడారం గ్రామపంచాయతిలోని రంగారెడ్డిగూడెం గ్రామంలో మంగళవారం నాడు పర్యటించారు,మూడు రోజల పర్యటనలో భాగంగా మొదటి రోజు గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాలు,ప్రాథమిక పాఠశాలలు,గ్రామంలోని మరుగుదొడ్లు,ఉపాధిహామి పథకంలో చేపట్టిన పనులు క్షేత్రస్థాయిలలో పరిశీలించారు,ఎంపిడివో ఎల్.చంద్రమౌళి,ఎపివో శ్రీనివాస్‌లను గ్రామపంచాయతీలోని అభివృద్ధి పనులు,సంక్షేమా పథకాల గురించి వారికి వివరించారు,నేడు గ్రామంలోని స్వయం సహాయక సంఘాల మహిళలను కలవనున్నారు అని వారు తెలిపారు.పర్యటనలో ఆల్ ఆండియా అధికారులు అభిరంజన్,పాయాల్‌మీనా,రస్మీ,కునాల్ గరురాణీ ,ఆసిలోష్‌సాటి ఉన్నారు.

